తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
తెలుగు-వెలుగు
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 8096660656

సంపుటి : 02 సంచిక 330 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి శనివారం 17-5-2025 పేజీలు : 12 వెల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# హైదరాబాద్‌లో డేటా సిటీ

- భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్
- పెరిగే విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళిక ఉండాలి
- పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఫ్లోటింగ్ ప్లాంట్లు, ఔటర్ రింగ్ రోడ్డు, ఫుట్‌పాత్‌లు,
- నాలాలపై సౌర విద్యుదుత్పత్తికి అవకాశాలను పరిశీలించండి
- ఫ్యూచర్ సిటీలో స్తంభాలు, లైన్లు, టవర్లు బయటకు కనిపించొద్దు
- జీహెచ్ఎంసీ పరిధిలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయండి
- విద్యుత్తు శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మే 16:** హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టినీ ఆకర్షిస్తోందని, భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో రాబోయే మూడేళ్లలో విద్యుత్తు డిమాండ్ భారీగా పెరగనుందని, భవిష్యత్తు అవసరాలను ముందస్తుగా అంచనా వేసి, అందుకు అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి శుక్రవారం ఆయన విద్యుత్తు శాఖపై సమీక్ష చేశారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్తు డిమాండ్ చేరుకుందని, 2025-26లో 18,138 మెగావాట్లకుబీ 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు డిమాండ్ పెరుగుతుందని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. "గతంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్తు డిమాండ్ పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే 9.8 శాతం పెరిగింది. ఇది గొప్ప విజయం. అయినా, ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించి ప్రభుత్వం ఆదర్శంగా నిలిచింది. భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలి. విద్యుదుత్పత్తిని పెంచుకోవాలి. ప్రధానంగా, క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు కేంద్రాలపై దృష్టిసారించాలి. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు, రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు ప్రణాళిక ఉండాలి" అని నిర్దేశించారు. పరిశ్రమలతోపాటు గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, సాగునీటి ప్రాజెక్టులు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రిక్ వాహనాలు)ను దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్తుపై దృష్టి సారించాలన్నారు. జలాశయాల్లో తేలియాడే సౌర విద్యుత్తు కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలుపై దృష్టి సారించాలని సూచించారు. విద్యుదుత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. ఔటర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్తు అవసరాలపై హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా సబ్ స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని, లైన్ల ఆధునీకరణపై దృష్టి సారించాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్తు స్తంభాలు, టవర్లు, లైన్లు బయటకు కనిపించరాదని, పూర్తిగా భూగర్భంలోనే లైన్లు వేయాలని సూచించారు. హైటెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని చెప్పారు. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రయోగాత్మకంగా స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని, సచివాలయం, నెక్లెస్ రోడ్డు, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ముందుగా వీటిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. 160 కిలో మీటర్ల ఔటర్ పొడవునా సోలార్ విద్యుదుత్పత్తికి వీలుగా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళిక ఉండాలని, జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్‌పాత్‌లు, నాలాలపైనా సౌర విద్యుదుత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

### హజ్ యాత్రను ప్రారంభించిన సీఎం

హైదరాబాద్ నుంచి మక్కాకు బయలుదేరిన హజ్ యాత్ర ప్రయాణికుల బస్సును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నాంపల్లి హజ్ హౌస్ నుంచి శుక్రవారం సాయంత్రం ఈ బస్సు విమానాశ్రయానికి బయలుదేరింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# ఇండీ కూటమికి భవిష్యత్ లేదు!

## బీజేపీకి దృఢమైన యంత్రాంగం ఉంది: పి.చిదంబరం



**న్యూఢిల్లీ, మే 16:** ప్రతిపక్ష 'ఇండీ కూటమి' భవిష్యత్ ఏమంత ఉజ్వలంగా లేదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. పైగా బీజేపీకి శక్తిమంతమైన యంత్రాంగం ఉందని, అది ఆషామాషీ రాజకీయ పార్టీ కాదని.. అన్ని వైపుల నుంచీ దానిని ఎదుర్కోవలసి ఉంటుందని తెలిపారు. త్వరలో జరిగే బిహార్, బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ సమాయత్తమవుతున్న నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్‌తో కలిసి మృత్యుంజయ్‌సింగ్ యాదవ్ రాసిన 'కంటెస్టింగ్ డెమోక్రాటిక్ డెఫిసిట్' అనే పుస్తకాన్ని చిదంబరం గురువారం ఢిల్లీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఇండీ కూటమి ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉందని మృత్యుంజయ్‌సింగ్ చెబుతున్నా.. నాకైతే అలా అనిపించడం లేదు. దాని భవిష్యత్ ఉజ్వలంగా లేదు. బహుశా సల్మాన్ దీనికి జవాబు చెప్పగలరు. ఎందుకంటే కూటమి చర్చల బృందంలో ఆయన కూడా భాగస్వామి. నిజంగా కూటమి ఐకమత్యంతో ఉంటే నేనెంతగానో సంతోషిస్తా. కానీ అది చాలా బలహీనంగా ఉంది. అయితే దానిని ఒక్కటిగా కూర్చవచ్చు. ఇంకా సమయం ఉంది' అని చెప్పారు. అయితే కాంగ్రెస్, ఇతర పార్టీలు బీజేపీని ఆషామాషీగా తీసుకోకూడదన్నారు. 'బీజేపీ అంత సంఘటితమైన, బలోపేతమైన పార్టీ లేదు. ప్రతి విభాగంలో పటిష్ఠంగా ఉంది. అది సాధారణ పార్టీ కాదు' అని హెచ్చరించారు. చిదంబరం వ్యాఖ్యలపై బీజేపీ నేతలు హర్షం వ్యక్తంచేశారు. ఆయన వంటి రాహుల్‌గాంధీ సన్నిహితులకు కూడా కాంగ్రెసకు భవితవ్యం లేదని తెలుసంటూ ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ 'ఎక్స్'లో వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## తడిసిన ధాన్యాన్నీ కొంటాం... రైతులకు అండగా ఉంటాం

### తుమ్మల, పొన్నం, కోమటిరెడ్డి

**హైదరాబాద్, మే 16:** రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నందున తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని కూడా కనీస మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలు పురోగతిపై శుక్రవారం ఆయన సచివాలయం నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డీఎస్ చౌహాన్, డైరెక్టర్ ప్రసాద్‌తో పాటు మార్కెటింగ్, వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు. యాసంగి సీజన్‌లో ఇప్పటి వరకు 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.

# సురేఖ తెగించి కమీషన్ మంత్రుల పేర్లు చెప్పాలి

### మంత్రి ఆరోపణలపై దర్యాప్తు చేయించగలరా?

### రాహుల్, రేవంత్ రెడ్డిలను ప్రశ్నించిన కేటీఆర్



**హైదరాబాద్, మే 16:** రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తెగించి.. కమీషన్లు తీసుకుంటున్న మంత్రుల పేర్లను బయట పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. మంత్రుల దగ్గర ఏ ఫైల్ కదలాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందేనని మంత్రి కొండా సురేఖ ఎట్టకేలకు నిజం చెప్పారని పేర్కొన్నారు. సురేఖ వ్యాఖ్యలపై శుక్రవారం ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ.. కమీషన్ సర్కారు నడిపిస్తోందని వ్యాఖ్యానించారు. దురదృష్టవశాత్తు ఇది బహిరంగ రహస్యమై పోయిందన్నారు. సొంత పార్టీ మంత్రి చేసిన అవినీతి ఆరోపణలపై సీఎం ఎ.రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దర్యాప్తు చేయించగలరా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ కమీషన్ వ్యాపారాన్ని ఎత్తి చూపుతూ సచివాలయం ముందే కాంట్రాక్టర్లు ధర్నాకు దిగడం కాంగ్రెస్ సర్కారు అవినీతి బాగోతాన్ని బట్టబయలు చేస్తుందన్నారు.

# తుర్కియే ఉత్పత్తులు వద్దు!

### యాపిళ్ల దిగుమతిని నిలిపేసిన ఆజాద్‌పూర్ మండి.. ఆభరణాలు కొనబోమన్న లఖ్‌నవూ నగల వ్యాపారులు

### దేశమంతా 'బ్యాన్ తుర్కియే' నినాదం



**న్యూఢిల్లీ, మే 16:** తుర్కియే ఉత్పత్తులు, సేవలను దేశంలో బహిష్కరించాలంటూ సామాజిక మాధ్యమాల్లో మొదలైన నిరసన సెగ తీవ్రమవుతోంది. 'బ్యాన్ తుర్కియే' నినాదం దేశం మొత్తం పాకుతోంది. శత్రు దేశం పాకిస్థాన్‌కు వత్తాసు పలికినందుకు పర్యాటక, వాణిజ్య రంగాల్లో తుర్కియేపై పెద్ద దెబ్బే పడేలా కనిపిస్తోంది. వారం రోజులుగా ఆ దేశానికి భారీగా బుకింగ్‌లు పడిపోగా.. ప్రయాణాలు రద్దు చేసుకున్న వారి సంఖ్య గణనీయంగానే ఉంది. ఇప్పటికే తుర్కియే యాపిళ్లను పుణే మార్కెట్.. అభరణాలను రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జ్యువెలర్స్ అసోసియేషన్ బహిష్కరిస్తున్నట్లు ప్రకటించాయి. తాజాగా ఆసియాలోనే అతిపెద్ద పండ్లు, కూరగాయల మార్కెట్ అయిన ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండి.. తుర్కియే నుంచి యాపిళ్లు, ఇతర ఉత్పత్తుల దిగుమతులను నిలిపేస్తున్నట్లు తెలిపింది. రాజస్థాన్‌లోని అల్వార్ పండ్ల మార్కెట్ యూనియన్ కూడా తుర్కియే యాపిళ్లను కొనుగోళ్లు చేయబోమంటూ ప్రకటించింది. రాజస్థాన్‌కు రోజూ తుర్కియే నుంచి 15 టన్నులకు పైగానే యాపిళ్లు వచ్చేవని.. ఇకపై దిగుమతులు పూర్తిగా నిలిపేస్తున్నామని ఆ యూనియన్ వెల్లడించింది. ఇటు తుర్కియే అభరణాలను దిగుమతి చేసుకోబోమంటూ లఖ్‌నవూ నగల వ్యాపారులు ప్రకటించారు. 'ఇకపై టర్కిష్ నగలను కొనకూడదని మేం నిర్ణయం తీసుకున్నాం' అంటూ చౌక్ సరఫా అసోసియేషన్ తెలిపింది. తుర్కియేతో పాటు పాక్‌కు మద్దతుగా ఉన్న అజర్‌బైజాన్‌లతో అన్ని వ్యాపార లావాదేవీలను నిలిపేయాలని నగల పరిశ్రమను భారత రత్నాభరణాల దేశీయ మండలి (జీజేసీ) కూడా కోరింది. అలాగే ఆ రెండు దేశాలతో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలను నిలిపేయాలని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆలిండియా ట్రేడర్స్ (సీఏఐటీ) నిర్ణయించింది. ఇరు దేశాలతో ఇకపై ఎలాంటి వ్యాపారం జరగదని స్పష్టం చేసింది. ఈ విషయమై కేంద్రాన్ని కూడా కోరనున్నట్లు వెల్లడించింది. 24 రాష్ట్రాలకు చెందిన ట్రేడ్ నేతలంతా భేటీయ్యి ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించింది.

### మాది తుర్కియే కంపెనీ కాదు: సెలెబీ

విమానాశ్రయాల్లో భద్రతా సేవల అందించే సెలె బీ ఎయిర్‌పోర్టు సర్వీసెస్ ఇండియాపై కేంద్రం వేటు వేయడంతో.. ఇస్తాంబుల్‌లో ఆ కంపెనీ షేర్ ధర 10 శాతానికి పైగా పతనమైంది. ఇటు అదానీ ఎయిర్‌పోర్టు సంస్థ కూడా సెలెబీతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. ఈ పరిణామాలతో స్పందించిన సెలెబీ యాజమాన్యం.. తమది తుర్కియే కంపెనీ కాదని వివరణ ఇచ్చింది. ఆ దేశా?ధ్యక్షుడు ఎర్డోగాన్ కుటుంబంతో తమ సంస్థకు ఏ సంబంధం లేదని.. యాజమాన్య హక్కులన్నీ సెలెబీయోగ్లు కుటుంబానివేనని స్పష్టంచేసింది. తమ మాతృసంస్థలో 65% వాటా కెనడా, యూఎస్, యూకే, సింగపూర్ వంటి పలు దేశాల పెట్టుబడిదారులదేనని వెల్లడించింది.

### భారత వర్సిటీల ఝలక్

పాక్‌కు అండగా నిలిచిన తుర్కియేకు మన యూనివర్సిటీలు కూడా ఝలక్‌లు ఇస్తున్నాయి. తుర్కియేలోని యూనస్ ఎమ్రే ఇన్‌స్టిట్యూట్‌తో విద్యా సంబంధిత అవగాహన ఒప్పందాన్ని తక్షణం రద్దు చేసుకుంటున్నట్లు మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (ఎంఏఎన్‌యూయూ) తాజాగా ప్రకటించింది. తుర్కియేతో ఎంఏఎన్‌యూయూ విద్యా సంబంధాలన్నీ ముగిసినట్లేనని స్పష్టం చేసింది. తుర్కియే, అజర్‌బైజాన్‌లలోని సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేస్తున్నట్లు పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ కూడా ప్రకటించింది. తుర్కియే, అజర్‌బైజాన్‌లోని సంస్థలతో సంబంధాలు తెంచుకున్న భారత తొలి ప్రైవేటు యూనివర్సిటీ ఇదే.. కాగా, ఇప్పటికే జామియా మిలియా ఇస్లామియా కూడా తుర్కియే విద్యాసంస్థలతో ఒప్పందాలను నిలిపేసింది. అంతకుముందు.. జాతీయ భద్రతను పరిగణనలోకి తీసుకొని తుర్కియేలోని ఇనోను వర్సిటీతో కుదుర్చుకున్న విద్యా ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు జేఎన్‌యూ కూడా ప్రకటించింది.

# మంత్రివర్గ విస్తరణకు ముఖ్యమంత్రే అడ్డు

### రేవంత్‌రెడ్డి-భట్టికి మధ్య విభేదాలు..

### రాహుల్ వద్ద 'రేవంత్ ఫైలు'.. త్వరలో కీలక నిర్ణయం :ఏలేటి



**హైదరాబాద్, మే 16:** మంత్రివర్గ విస్తరణను ముఖ్యమంత్రే అడ్డుకుంటున్నారని బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సీఎంకు భట్టి విక్రమార్కతో విభేదాలున్నాయని, అందుకే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై భట్టి ఏమీ స్పందించకుండా మౌనంగా ఉన్నారన్నారు. శుక్రవారం తన నివాసంలో మీడియాతో ఏలేటి చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ విధించి, సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు నిలిపేయాలని ప్రభుత్వం యత్నిస్తోందని.. అయితే, ఈ నిర్ణయాన్ని మంత్రివర్గంలోని పలువురు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. దీంతో మంత్రిమండలి రెండుగా చీలిపోయింద న్నారు. 'మంత్రివర్గంలో తనను వ్యతిరేకించే మంత్రులే ఎక్కువ ఉన్నారని భావిస్తున్న సీఎం రేవంత్.. తన పక్షానికి మంత్రి పదవులిచ్చే అవకాశం లేకపోవడంతో కావాలనే విస్తరణను అడ్డుకుంటున్నారు. విస్తరణ జరిగితే తన వద్ద ఉన్న కీలక శాఖలపై పట్టు కోల్పోవచ్చన్న భయంతోనే అందుకు అంగీకరించడం లేదు. బీసీలకు పనికిరాని శాఖలు ఇచ్చారు' అని ఆరోపణలు గుప్పించారు. సీఎం కొన్ని శాఖల్లో జోక్యం చేసుకోవడం.. సీనియర్ మంత్రులకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం వంటి అంశాలపై అసంతృప్తి వ్యక్తమవుతోందని.. ముఖ్యంగా భూముల వ్యవహారంలో సీఎంకు, రెవెన్యూ మంత్రికి మధ్య గ్యాప్ పెరిగిందని చెప్పారు.

# ప్రజల ఆరోగ్యానికి ప్రధాన శత్రువులు దోమలు

**- డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి**

**- షాద్ నగర్ లో ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం - ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ వి. విజయలక్ష్మి**






ప్రజల ఆరోగ్యానికి ప్రధాన శత్రువులు దోమలని అవి పుడితే ఎంతటి వారైనా అనేక వ్యాధులకు గురికాక తప్పదని అందుకే దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫరూక్ నగర్ గాంధీ బొమ్మ చౌరస్థా వరకు నిర్వహించిన ర్యాలీనీ డాక్టర్ వి విజయలక్ష్మి జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు డెంగ్యూ దినోత్సవ నివారణ నినాదాలను చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. దోమలు పుట్టకుండా చూద్దాం - దోమలు కుట్టకుండా చూద్దాం అనే నినాదాన్ని తీసుకువచ్చారు. ప్రతి శుక్రవారం -డ్రైడే గా పాటిద్దాం అని కోరారు. అదే విధంగా దోమల వ్యాప్తిని అరికట్టడానికి ప్రజలు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని, దోమల ద్వారా డెంగ్యూ మలేరియా ఫైలేరియా చికెన్ గనియా మెదడువాపు వ్యాధులు వస్తాయని తెలియజేశారు. మన ఇల్లు మరియు పరిసర ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిలో అనా పిలస్ దోమ, క్యూలెక్స్ దోమ, ఏడిస్ దోమ మరియు అజ్మీరస్ దోమలు పెరుగుతాయి అని వివరించారు. డెంగ్యూ వ్యాధి ఎడిస్ దోమ కుట్టడం వల్ల వస్తుందని తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి చికెన్ గన్యాకంటే శరీరంలోనీ ఎక్కువ శక్తిని హరింప చేస్తుందని చెప్పారు. డెంగ్యూ వ్యాధి సరైన సమయంలో చికిత్స చేయించుకోనట్లయితే మనిషి చనిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. వ్యాధి వచ్చిన 50 మందిలో ఒకరు చనిపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. దోమలు ఇండ్ల పరిసరాలలో నిల్వ ఉండే నీళ్లలో పెరుగుతాయని, ఈ దోమలు పగటిపూట కుడుతాయని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు.

హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యాధి వచ్చిన వారిలో తీవ్రమైన జ్వరము, శరీరం పైన ఎర్రని దద్దులు, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి మరియు జలుబు పంటి లక్షణాలు కనిపిస్తాయని హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు తెలియజేశారు. డెంగ్యూ లక్షణాలు ఉన్నవారు దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని లేదా ప్రభుత్వ ఆసుపత్రికి గాని వెళ్లి వ్యాధి యొక్క పరీక్షలు చేయించుకుని, చికిత్స చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ జగదీష్ , డాక్టర్ సంధ్య, డాక్టర్ బిందు, డాక్టర్ ఉష, హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్లు అమృత, శ్రీరామ, ఏఎన్ఎంలు మరియు ఆశలు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులారా తప్పుడు కార్యక్రమాలు మానుకోండి..!

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీఖాన్ బాబర్**

**ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని గగోలు పెట్టడం సమంజసమేనా..?**

**క్వింటాలుకు 2320 రూపాయలతో పాటు 500 బోనస్ ఇస్తున్నాం**

**బిజెపి కేంద్రమంత్రులు ఎంపీ రైతులకు నియోజకవర్గంలో ఏమైనా చేశారా..?**

**పత్రికల్లో, సోషల్ మీడియాలో షోపుటప్పులు తప్ప బిజెపి చేసేది ఏమీ ఉండదన్న కాంగ్రెస్**

**షాద్ నగర్ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తదితర డైరెక్టర్లు**

బిజెపి నాయకులు తప్పుడు ఆరోపణలు కార్యక్రమాలు మానుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితర డైరెక్టర్లు హితవు పలికారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 24 వేల 630 ధాన్యం బస్తాలను కొనుగోలు చేసినట్లు వివరించారు. ఎదిర పిఎసిఎస్ ద్వారా 44 89 బస్తాల ధాన్యం, అదేవిధంగా జాకారం 1861, చౌదరి గూడ 2682, పెద్ద ఎలికిచర్ల 1132, షాద్ నగర్ పిఎసిఎస్ ధాన్యం సేకరించకపోతే కొందుర్గు పిఎసిఎస్ కేంద్రం ముందుకు రావడంతో కూరగాయల మార్కెట్లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి 6550 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 24,630 బస్తాలు సేకరించామని బాబర్ తెలిపారు. రైతులు తెచ్చిన ధాన్యానికి టెండర్ వేయడం జరుగుతుందని అకాల వర్షం కారణంగా రైతులకు నష్టం జరగలేదని అప్పటికే కమిషన్ ఏజెంట్లు ధాన్యాన్ని కొన్నారని వారికి సంబంధించిన ధాన్యమే వానలో తడిసిందని ఈ సందర్భంగా తెలిపారు. మరి కొంతమంది రైతులు ధాన్యాన్ని మార్కెట్ యార్డులో ఆరబెట్టడానికి ఉంచారని ఇక్కడ ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికారులు పాలకవర్గం సిద్ధంగా ఉందని కొనుగోలు శక్తి ఉందని తెలిపారు. బిజెపి నాయకులు రాజకీయ ధోరణితో ధాన్యం కొనుగోలు చేయాలని మీడియా ముందు విలపించడం సరికాదని తెలిపారు. పద్ధతి ప్రకారం టెండర్లు వేసి ధాన్యం సేకరిస్తున్నారని టెండర్ అయ్యాక తర్వాత ధర చెల్లిస్తామని తెలిపారు. క్వింటాలు ధాన్యానికి 2320 నుండి 2350 వరకు ధర పలుకుతుందని దీనికి రాష్ట్రప్రభుత్వం అదనంగా 500 రూపాయల బోనస్ క్వింటాలుకు లభిస్తుందని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సరికాదు అన్నారు. రైతులకు ఎక్కడ నష్టం జరగలేదని వారు పేర్కొన్నారు. ధాన్యం తీసుకున్నాక పూర్తి బాధ్యత మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్లది బాధ్యత ఉంటుందని, ధాన్యం తడిసినా, వర్షంలో కొట్టుకుపోయిన, కాలిపోయిన ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన అవి తీసుకున్న కమిషన్ ఏజెంట్ జాగ్రత్తలు తీసుకుంటారని ప్రభుత్వం పై అబాండాలు వేయడం సరికాదన్నారు. మార్కెట్ యార్డులో రైతుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఇప్పటికే ఆయా ప్రగతి పనుల నిమిత్తం



రూ. 5. 54కోట్ల రూపాయల ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకువస్తున్నారని వచ్చిన ఓట్లు వచ్చినట్టుగానే టెండర్ జరుగుతుందని టెండర్ రోజు జరుగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సెలవు దినాల తప్ప టెండర్ రెగ్యులర్గా జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని మార్కెట్ కు తీసుకువచ్చిన ఇక్కడ ఆరబెట్టడానికి ఎంతో స్థలం ఉందని అదేవిధంగా ఖాళీ సంచులు కూడా అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.

### బిజెపి ప్రజాప్రతినిధులు ఏం ఒరగబెట్టారు..?

షాద్ నగర్ నియోజకవర్గంలో రైతాంగానికి బిజెపి ఎంపీ, ఇద్దరు కేంద్ర మంత్రులు రాష్ట్రానికి ఉన్నప్పటికీ ఏం ఒరగబెట్టారని బాబర్ ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్ కిషన్ రెడ్డి అదే విధంగా పాలమూరు ఎంపీ డీకే అరుణ ఏనాడైనా రైతుల ప్రయోజనాల కోసం ఈ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేశారు చెప్పాలని బాబర్ నిలదీశారు. ఆస్తమానం రాజకీయ విమర్శలకు తావిస్తూ పేపర్లలో రాజకీయంగా చలామణి అయ్యేందుకు సోషల్ మీడియాలో బిజెపి నాయకులు ఊదరగొడుతున్నారని విమర్శించారు. వాస్తవాలు ఏమిటో గ్రహించాలని అనవసర ప్రచార ఆర్భాటాలు తప్పుడు కార్యక్రమాలు విమర్శలు చేయడం మానుకోవాలని హితబోధ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నేత కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, వెంకట్ రెడ్డి మల్లేష్ సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నవజీవన్ నగర్‌లో లక్ష్మీ గణపతి ప్రతిష్టలో పూజలు చేసిన మాధవరం కాంతారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్, నవజీవన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది. నవజీవన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు మాధవరం కాంతారావు హాజరై పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. లక్ష్మీ గణపతి పూజించడం వలన అష్టైశ్వర్యాలు కలుగుతాయని, అలాగే ప్రతి నెల సంకష్టహర చతుర్థి నాడు పూజలు చేయడం వల్ల పిల్లలకు పెద్దలకు అందరికీ ఆరోగ్యంగా, విద్య పరంగా మంచి చేకూరుతుందని కాంతారావు అన్నారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ కుటుంబానికి అండగా ఉందాం



ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద ముదిరాజ్ కుటుంబానికి చెందిన సారా సాంబయ్య ముదిరాజ్ గారు నివసిస్తున్న ఇల్లు కాలి బూడిద అయినది వీరికి భార్య,ఇద్దరు ఆడపిల్లలు రెక్క ఆడితే గాని డొక్కానిండని నీరు పేద కుటుంబ కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన ఇళ్ల స్థలంలో రేకుల ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నరూ గ్రామంలో పనికి హారం పథకం పనికి పోయే వచ్చేసరికి వీళ్లు నివసిస్తున్న ఇల్లు అనుమానాస్పద రీతిలో కాలిపోయినది. చాలా బాధాకరం ఇట్టి సంఘటనలో ఇంట్లో వంట సామాగ్రి కట్టు బట్టలు బియ్యం ఆ మంటల్లో కాలిపోయాయి సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఇంటి బయట నిలబడి మన జాతిబిడ్డల ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు మానవత్వానికి మారుపేరైన మన ముదిరాజ్ మన కుల బంధువులు.ఎన్నో సందర్భాలలో వివిధ రూపంలో ఖర్చు చేస్తూ ఉంటారు ముదిరాజ్ బిడ్డ నివసిస్తున్న ఇల్లు కోల్పోయి మన సహాయ సహకారం కోసం ఎదురుచూస్తు న్నారు దయచేసి వీలైనంతవరకు కుల ప్రముఖులు ,కుల పెద్దలు వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ పెద్దలు మన కుటుంబానికీ చేయూతనం దించి అండగా నిలబడాలని వేడుకుంటున్నాం...మీరు ఫోన్ పే చేయవలసిన నెంబరు 9491203202 దండు చిరంజీవి ముదిరాజ్ మెపా రాష్ట్ర కార్యదర్శి...


## ఎమ్మెల్సీ అంజిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో గత నెలలో జరిగినటువంటి సంఘటనలో అరెస్టులకు గురి కాబడిన హిందూ బంధువులకు మరియు వారి కుటుంబ సభ్యులకు అరెస్టులు జరిగినప్పుడు వారి ఇంటింటికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించేటప్పుడు అందరికి అండగా వుంటా అని మాట ఇచ్చిన విధంగా అరెస్ట్ అయిన ప్రతి ఒక్కరిని బెయిల్ పై తీసుకువస్తాను అన్న మాటకు కట్టుబడి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి అరెస్ట్ అయిన 30 మంది బేలు మంజూరుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారిని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి వారికి హృదయ పూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్టు జిన్నారం శివాలయ కమిటీ మరియు జిన్నారం గ్రామస్తులు మరియు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అన్నారు మరియు %మీాజ% గారికి అందరూ ధన్యవాదములు తెలిపారు

## పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**




కూకట్పల్లి నియోజకవర్గంలో పరిధిలోని మూసాపేట్ యాదవ బస్తి వాస్తవ్యులు మద్దూరి మల్లేశ్ యాదవ్ %ఢ% పెంటమ్మ దంపతుల కొడుకు ప్రవీణ్ యాదవ్ కోడలు మనీషాల వివాహ వేడుకలో వారి ఆహ్వానం మేరకు శుక్రవారం కూకట్ పల్లీ ఎన్.ఆర్.సి గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను అభినందించి ఆశీర్వదించారు.

### ఘనంగా నల్ల పోచమ్మ దేవాలయం

## వార్షికోత్సవ వేడుకలు...

**ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేసిన వడ్డేపల్లి...**


**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని దయార్ గూడ శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయ 17'వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దివ్యదర్శనమును గావించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులైనారు. అనంతరం వారి ఆహ్వానాన్ని మన్నించి వార్షికోత్సవంలో పాల్గొన్నందుకు ఆలయ కమిటీ సభ్యులు రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనాము ప్రసాదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు

# వీర్ల శ్రీరామ్ యాదవ్‌కి ఘనంగా సన్మానం



జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ గారికి ఘనంగా సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ వీర్ల శ్రీరామ్ యాదవ్ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య మధ్యన వారధిగా ఉంటూ బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వ దిష్టి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నందుకు ఆయనను తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక తరపున సన్మానం చేయడం జరుగుతుంది అని అన్నారు ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్ట్ సోదరులు ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు సామాన్య ప్రజల ఎన్నో రకాల ఇబ్బందులు ఆర్థిక, విద్యాపరంగా, వైద్య పరంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటుతనాన్ని పార ద్రోలి సమాజాభివృద్ధికి పాటుపడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి వారికి సంక్షేమ పథకాలు అందించేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని చెప్పారు. జర్నలిస్టులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు ఇవ్వకపోతే తగిన గుణపాఠం తప్పదని ప్రభుత్వాలు చరోచూపి వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా జర్నలిస్టులు నిలుస్తారని కొనియాడారు. జర్నలిస్టులు సమాజాభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు రాయుడు, భీమ్రావు నాయక్, నాయి బ్రాహ్మణ సంఘం కృష్ణ, రజక సంఘం రమేష్, శాలివాహన కిషోర్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన





ఈరోజు రామచంద్రపురం డివిజన్ మయూరి నగర్ కాలనీ లో ఉన్న ట్రై యాంగిల్ పార్క్‌లో గతంలో 2009 లో చేసిన తర్వాత మరలా అభివృద్ధి జరగలేదు అని బస్తీ దర్శన్ లో కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తెలుపడంతో జిహెచ్ఎంసి అధికారులతో చర్చించి సుమారు 50.00 లక్షల రూపాయిల నిధులు మంజూరు చేయించి

ఈరోజు ఇంజనీరింగ్ ఈఈ సురేష్,డిఈ నరేందర్,ఏఈ దివ్య తేజ మరియు స్థానిక కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున శాలువాలతో సత్కరించి ర్యాలీ గా స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ గారికి స్వాగతించి శంకుస్థాపనకు ఆహ్వానించడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గారు పార్క్ లో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చెయ్యడం జరిగింది.ఓపెన్ జిమ్,వాకింగ్ ట్రాక్,ప్లే ఎక్విప్మెంట్స్,గేట్,ఎంట్రన్స్ అర్చ్,లైటింగ్,కాంపౌండ్ వాల్,గ్రీనరీ మరియు ఇతర ఇతర పనులు చేయించనున్నట్లు కార్పొరేటర్ గారు తెలిపారు.కాలనీ వాసులు పార్క్ అభివృద్ధి చేస్తున్నట్లు ఎంతగానో హర్షం వ్యక్తం చేశారు.వారితో మహిపాల్ రెడ్డి,రాజు గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,వీర్శెట్టి,దేవేందర్ యాదవ్,చక్రవర్తి,అంజయ్య,వెంకట్ రామ్ రెడ్డి,మాణిక్య రెడ్డి,రమేష్ బాబు,సుయోధన్ రెడ్డి,శ్రీకాంత్,లింగం,భాస్కర్,గోవర్ధన్ రెడ్డి తదితరులు.

# జిన్నారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవకతవకలు

జిన్నారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవకతవకలు, గుట్టురట్టు అయ్యాయి, క్వింటాల్ ధాన్యం వెనకాల, నాలుగు 4.కేజీల, దండ, కొడుతున్నారు, ఐకిపీ సిబ్బంది ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ తంతు బయటపడింది, రైతుల ఫిర్యాదు తోటి జిల్లా తూనీకల,శాఖ అధికారి అనిల్ కుమార్ తనిఖీ చేపట్టగా, ఎలక్ట్రానిక్ కాంటాలో, 800 గ్రాముల, బరువు తక్కువ ఉందని, విషయం వెలుగులోకి వచ్చింది, పంచనామ, నిర్వహించిన, అదికారి, తూకం విషయంలో అవినీతికి పాల్పడ్డ ఐకేపీ, ఏపిఎం, అలాగే ఇన్చార్జ్,అలాగే, అక్కడ పనిచేస్తున్న, సిబ్బందిపై, కేసు నమోదు చేశామ్మన్నారు. ఈవిషయంపై. జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని, ఆయన తెలియజేశారు, చాలాకాలంగా కాంట విషయంలో మోసం జరుగుతుంది, 40 కిలోల, సంచి వెనకాల,తరుగు విషయంలో 2 కిలోల 500 గ్రాములు, తీస్తున్నారు, అంటే ఒక క్వింటాలుకు, 6, కిలోల 500 గ్రాముల ధాన్యం తరుగు అనే పేరుతో, తీసుకుంటున్నారని, కాంటలో, ఐకెపి, సిబ్బంది, పన్నాగం పన్నిన, లోపంతో, క్వింటాలకు 4 కేజీల చొప్పున, అంటే మొత్తం, ఒక క్వింటాలు వెనకాల 10 కేజీల 500 గ్రాములు, రైతులను మోసం చేస్తున్నారని, దీంతో రైతులు తీవ్రంగా మోసపోతున్నారు, అంటే ఒక రైతు, ఒక 50 క్వింటాళ్ల ధాన్యం పండిస్తే, 5, క్వింటాల,25 కిలోలు రైతు మోసపోతున్నాడు, అంటే సుమారు, 12 వేల వరకు, నష్టం జరుగుతుందని, రైతులు అన్నారు దీంతో అక్కడ తూకం వేస్తున్న ఐకెపి సిబ్బంది, పెద్ద మొత్తంలో అక్రమంగా సొమ్ము చేసుకుంటు



న్నారని, గత పది సంవత్సరాలు నుండి, ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతుంది, అప్పటినుండి ఇప్పటివరకు రైతులు ఎంత నష్టపోయారో, అధికారులు విచారణ చేపట్టి, నష్టపోయిన ధాన్యం డబ్బులు ఇప్పించాలని, మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్ అన్నారు. అలాగే జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ తనిఖీ చేయగా, ఐకెపి సిబ్బంది లోపాలు తెలుసుకొని, ఏపీఎం, నరేందర్ కు, సి సి, లత,కు, శోకజ్ నోటీసులు, జారీ చేస్తామని జిల్లా పి,డి, జ్యోతి, ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పుట్టి భాస్కర్, దుర్గయ్య, స్వామి, అరవింద్ రెడ్డి, నరసింహారెడ్డి, శైలేందర్, శ్రీశైలం, యాదగిరి, ఆంజనేయులు, తదితరులు రైతులు ఉన్నారు

# కూకట్పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి లో ఉన్న 400 సంవత్సరాల చరిత్రగల ప్రాచీనమైన ఆలయం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నూతన కమిటీ సభ్యుల పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం ఆలయ ఆవరణలో అంగరంగ వైభవంగ జరిగింది. దేవాదాయ శాఖ అధికారులు నూతన సభ్యులకు నియామక పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేడ్చల్ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పట్నం సునీతా మహేందర్ రెడ్డి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సత్యం శ్రీరంగం, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, సాదు ప్రతాప్ రెడ్డి, దండుగుల యాదగిరి, తూము వేణు, తూము సంతోష్, గొట్టిముక్కల దేశాల్, గూడెపు నాగరాజు, సంజీవ రావు, గోవింద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ ,కృష్ణ రాజ్ పుత్, మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులుగా మాధవరం శ్రీనివాస రావు (టాకిల్) మేకల సుదర్శన్, తీగల కృష్ణారావు, గుత్తికొండ వెంకట్ రావు, చెదురువల్లి శ్రీనివాస్ గౌడ్, అంకెనపల్లి రాము, చేరుకుల రాజు యాదవ్, ముసలి బాలరాజ్, అరిగే శ్రీనివాస్, గొండ్లలా రవీందర్ గౌడ్, తూర్పటి కృష్ణవేణి, విద్యాకల్పన, బాషపాక నాగమణి, యంజాల సుజాత తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చింతపట్ల హనుమంతరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, అద్వానీ సూర్యారావులు హాజరై నూతన సభ్యులను ఆశీర్వదించి అభినందించారు.

## ప్రతిభ అవార్డులకు ఆర్యవైశ్య విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి...

### అవొప మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల నాగరాజు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

మేడ్చల్ జిల్లాకు చెందిన ఆర్యవైశ్య విద్యార్థులు ప్రతిభ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవొపా) జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024, 2025 వ సంవత్సరంలో ఎస్ఎస్సి లో 90 శాతం మార్పులు సాధించిన విద్యార్థులతో పాటుగా ఇంటర్మీడియట్ లో 90 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈనెల 25 లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అవొపా మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన విద్యార్థులందరికీ ప్రతిభ అవార్డులు అందజేస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 97030 50009 (సురేష్ ) ను సంప్రదించాలని నాగరాజు తెలియజేసారు.

## సమాచార కమిషనర్లకు సన్మానం...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

రాష్ట్ర సమాచార కమిషనర్లుగా నియమితులైన రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ పబ్లిక్ రిలేషన్ (పిఆర్ఒ) ఆఫీసర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి తో పాటు మొహిసిన పర్వీన్, దేశాల భూపాల్ , పివీ శ్రీనివాసరావు లను సీనియర్ జర్నలిస్ట్ ,తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు తో పాటు సీనియర్ జర్నలిస్ట్ పి జంగారెడ్డిలు కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు.

### మే 20న జరుగుతున్న సమ్మెను కొనసాగిస్తూ

## జూలై 9 వరకు విస్తృత ప్రచారం ఆందోళనలు



కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు మే 15, 2025 నాడు న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో మే 20న జరుగుతున్న సమ్మెను కొనసాగిస్తూ జూల్కై 9 వరకు విస్తృత ప్రచారం ఆందోళనలు, నిరసనలు, సమ్మెల విజయవంతానికి సిద్ధం కావాలని, జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు. గతంలో కేంద్ర కార్మిక సంఘాల నిర్ణయం ప్రకారం యధావిధిగా మే 20న అన్ని కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర, ప్రజా, రైతు సంఘాల కార్యకర్తలు, నాయకులు, అన్ని రాష్ట్ర, జిల్లా అనుబంధ సంఘాలవారు మే 20న జరుగు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మిక లోకాన్ని కోరారు.జమ్ము కాశ్మీర్ పహిల్గామ్‌లో ఉగ్రవాదులు, భారత సైనికుల డ్రెస్‌లు వేసుకొని మతం పేరిట మారణహోమం చేసేందుకు 26 మంది అమాయక పర్యాటకులను నిర్ధాక్షిణ్యంగా కాల్చి చంపి పైశాచిక ఆనందాన్ని పొందడం, భార్యల ముందె భర్తలను చంపిన ఉగ్రమూకలను తుదముట్టించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు కోట్లాది కార్మికుల కొరకు 29 చట్టాలను రద్దుచేసి 4 కోడులు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు, ఇప్పటికే 27 సార్లు దేశవ్యాపితంగ సమ్మెలు చేసి 28వ సారి సార్వత్రిక సమ్మెకు సిద్ధమవుతున్న కార్మిక వర్గంపై, ఉగ్రవాదుల దాడులు, ఆకస్మిక చర్యల వలన దేశవ్యాపితంగా జరుగు సమ్మెను మే 20 నుండి జూల్కై 9 వరకు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వంపై మే 20 నుండి మరింత సమర్థవంతంగా 4 లేబర్ కోడుల రద్దుకై దేశవ్యాపితంగా నిరంతర కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. దేశవ్యాపితంగా కార్మికులు, యూనియన్లు సార్వత్రిక సమ్మెకు తమ సన్నాహాలు మే 20 నుండి మరింత పట్టుదలతో కొనసాగిస్తూ కార్మికులలో, రైతులు, ప్రజలలో చ్కైతన్యం తెచ్చి కార్మికులు జూల్కై 9న జరుగు దేశవ్యాపిత సమ్మె వరకు చ్కైతన్యాన్ని నింపి భారీ విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తన కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లతో సంప్రదింపుల సమావేశాలు జరుపకుండ, కార్పొరేటు పెట్టుబడిదారుల మేలు కొరకు, 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడుల అమలుకు యుద్ధం ఒక బూచిగ చూపెట్టి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను అంతర్గతంగా అమలు చేయచూస్తున్న కేంద్రానికి తగిన బుద్ధి చెప్పేందుకు జూల్కై 9 నాడు జరుగుతున్న మరో దేశవ్యాపిత సమ్మె విజయవంతానికి కార్మికులు ఐక్యంగా కదిలి రావాలని, కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారి విధానానికి అండగా ఉంటు కార్మిక వర్గాన్ని నిర్లక్ష్యం చేయడం కేంద్ర కార్మిక సంఘాలతో చర్చలు జరిపి, ఇండియన్ లేబర్ మహాసభలను జరిపి కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్గం చూపేవరకు నిరసనలు, సమ్మెలతో మరింత పట్టుదలతో కార్మికులు పోరాటాలలో పాల్గొని విజయవంతం చేయాలని పర్వతాలు కోరారు..

# డెంగ్యూను అరికట్టడం మనందరి భాధ్యత

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై వెంకటరమణ





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 16 తెలుగు వెలుగు :**
జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. వెంకటరమణ కీటక జనిత వ్యాధుల జిల్లా నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర జెండా ఊపి డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు.ర్యాలీ ప్రభుత్వాసుపత్రి నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 16 న జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం జరుపుకుంటామని, ఈరోజు జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ అవగాహనా ర్యాలీలు నిర్వహించడం జరిగిందని 2030 నాటికి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నిర్మూలించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలలో ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన పెరగడం వలన మరియు గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు మెరుగు పడడం వలన డెంగ్యూ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గిందని తెలిపారు.ఐనప్పటికి డెంగ్యూ వ్యాదిని వ్యాపింప చేసే దోమల పెరుగుదలను అరికట్టడానికి నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**ఇంటి పరిసరాలలో నీరు నిలువ కుండా చూడాలి**

పనికి రాని పాత్రలు, పాత టైర్లు, నీటి తొట్టిలు, వాడి పడేసిన ప్లాస్టిక్ వస్తువులు, కొబ్బరి బొండాలు, పగిలిన కప్పులు, కుండలు ఇంటి పరిసరాలలో ఉండకుండా చూడాలి.ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు, డ్రమ్ములు నీటి తొట్టిలపై మూతలు ఉంచాలి. ప్రతి శుక్రవారం ఇంటిలో నిల్వవున్న నీటిని పారాబోసి కొత్త నీటిని నింపాలి. దీనినే ఫ్రైడే -డ్రై అంటాం. దోమల ప్రభావం ఉన్న ప్రాంతాలలో ప్రజలు దోమ కాటుకు గురి కాకుండా దోమ తెరలు కానీ, మాసక్వితో కాయిల్స్ కానీ, రేపల్లాంట్స్ కానీ వాడాలి.ప్రజలు ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రామాలు పట్టణాలలో ఫాగింగ్ చేయడం ద్వారా లేదా నీటి నిల్వ గుంటలలో ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా, గంబుషియా చేపలను వదలడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చు.డెంగ్యూ వ్యాధిని వ్యాపింప చేసే దోమలు పగటి పూట కుట్టుతాయి. గత కొన్ని సంవత్సరాలు గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిరంతర పర్యవేక్షణ ప్రజలలో అవగాహన కలిగించడం వలన గడిచిన కొన్ని సంవత్సరాలుగా మన వికారాబాద్ జిల్లా లో డెంగ్యూ కేసుల సంఖ్య గననీయంగా తగ్గిందని ఈ సంవత్సరం కేవలం 2 కేసులు మాత్రమే నమోదు ఐనవని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ మాట్లాడుతూ డెంగ్యూ నివారణ చర్యలు తీసుకోవడం సమాజం లో ప్రతి ఒక్కరి భాధ్యత అని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా అందరు జాగ్రత్తలు తీసుకున్నప్పుడు మాత్రమే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టగలమని తెలిపారు.ఈ అవగాహన ర్యాలీలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ సృజన, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి మహేష్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రకాష్, జి జి హెచ్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాలొన్నారు.

## కూకట్పల్లి నియోజకవర్గంలో నెలకొన్న

# సమస్యలను పరిష్కరించండి

**వరదనీటి కాలువల నిర్మాణం వర్షాకాలానికంటే ముందే పూర్తి చేయండి**

**జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వర్షకాలానికంటే ముందే వరదనీటి కాలువల నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని మిగిలిన పనులను పూర్తి చేసేందుకు అవసరమయ్యే నిధులను మంజూరు చెయ్యాలని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ని కలిసి కోరారు. కూకట్పల్లి నియోజవర్గం కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబిహా గౌసుద్దీన్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బాబూరావు, మాధవరం రంగారావు లతో కలిసి శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం, పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు కోసం వినతి పత్రాలు అందజేశారు. ప్రధానంగా బాలానగర్, ఫతేనగర్, అల్లాపూర్, బాలాజీనగర్, కెపిహెచ్బి కాలనీ తదితర ప్రాంతాల్లో సగం వరకు పనులు పూర్తయిన వరదనీటి కాలువల నిర్మాణం పనులకు మిగతా నిధులను విడుదల చేసి పనులు వర్షాకాలం లోపు పూర్తయ్యేలా చూడాలని కోరారు. అదేవిధంగా ఫతేనగర్ వద్ద ఆర్ వో బి, ఆర్ యు బి నిర్మాణం త్వరితగతిన పనులు చేపట్టాలని కోరారు. స్మశాన వాటికల అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు. నిధుల కొరత పేరుతో గతంలో చేపట్టిన అనేక పనులను పెండింగ్లో పెట్టారని వాటిని సత్వరం చేపట్టాలని కోరారు. వీధి దీపాల నిర్వహణను గాలికి వదిలేశారని రాత్రివేళల్లో విధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కొన్నిచోట్ల మిగిలిపోయిన సిసి రోడ్ల నిర్మాణం పనులు కూడా చేపట్టాలని కోరారు. డివిజన్ల వారీగా నెలకొన్న సమస్యలను ఆయా కార్పొరేటర్లు కమిషనర్ కు వినతిపత్రం రూపంలో అందజేశారు. వినతి పత్రా స్పందించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్ వెంటనే కూకట్పల్లి జోనల్ కమిషనర్ కు ఫోన్ చేసి ఎమ్మెల్యే సూచించిన పనులకు సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని, అందుకు అవసరమయ్యే నిధులను కూడా మంజూరు చేయాలని సూచించారు. వారం రోజుల్లో వీధి దీపాల సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**అదనపు అంతస్తులను మాత్రమే సీజ్ చేయండి**

కూకట్పల్లి నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాల పేరుతో సుమారు 44 భవనాలను టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారని, అనుమతులు ఉన్న ఫ్లోర్లను ఏవిధంగా సీజ్ చేస్తారని ఎమ్మెల్యే కమిషనర్ ను ప్రశ్నించారు. పక్క నియోజకవర్గంలోని అనేక కాలనీల్లో ఎలాంటి అనుమతులు లేకుండా జీరో పర్మిషన్ భవనాలు కోకొల్లలుగా ఉన్నాయని వాటిని వదిలేసి అనుమతులు తీసుకున్న భవనాలను ఏవిధంగా సీజ్ చేస్తారని అడిగారు. దీంతో స్పందించిన కమిషనర్ కర్ణన్ జోనల్ కమిషనర్ కు ఫోన్ చేసి అనుమతులు ఉన్న ఫ్లోర్లను వదిలేసి అనుమతులు లేని అదనపు ఫ్లోర్లను సీజ్ చేయాలని ఆదేశించారు.

# ఆదర్శం అంటే ఇదేనా అధ్యక్షా..!?

**- రోడ్లపై నీటికి కట్టలు కడతాం.. - రోడ్డు పై నీటిని ఆపేస్తాం..**

**- దోమలను పెంచుతాం.. - చికన్ గున్యా, డెంగ్యూ వ్యాపింపజేస్తాం - అయ్యప్ప కాలనీలో వింత పోకడలు**



ఒక కాలనీకి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా వుండి కాలనీ ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరించడానికి నలుగురికి నచ్చచెబుతారు, లేదా మున్సిపాలిటీలో ప్రయత్నం చేసి పరిష్కారం చేయిస్తారు. కనీసం తన ఇంటి చుట్టుపక్కల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండానైనా వుంటారు. కానీ షాద్ నగర్ పట్టణంలోని అయ్యప్ప కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా చలామణి అవుతున్న శ్రీనివాసరెడ్డి స్టైలే వేరు. ఆయన చేసే అభివృద్ధే వేరు. రోడ్డు మీద నుంచి వాన నీరు తన ఇంటి ముందుకు రావడానికి వీల్లేదంటూ ఓ కట్ట కట్టేశాడు. ఇంకేముంది వానొస్తే చెరువును తలపిస్తోంది. చుట్టుపక్కల వాళ్లు ఇండ్లలోకి పోవడానికి చాలా ఇబ్బందిగా వున్నది. ఈ విషయంలో బాధితులు శ్రీనివాసరెడ్డిని అడిగితే పైనుండి ఎక్కడెక్కడి నుంచో నీళ్లు వస్తున్నాయి. అవి మా ఇంటి ముందుకు వస్తే ఎట్లా? అంటూ సమాధానమి స్తున్నాడని కాలనీ వాసులు బాధితులు ఆరోపిస్తున్నారు. నీరు పల్లమెరుగు నిజం దేవుడెరుగు అన్నారు పెద్దలు.. ఎక్కడైనా పైనుంచి కిందికి సహజంగా నీళ్లు ప్రవహిస్తూపోతాయి. అలాగని అందుకు కట్టలు వేసుకుంటే ఎట్లా? ఈ కొద్దిపాటి వానలకే చెరువును తలపిస్తుంటే ముందుంది వ్యాధుల కాలం.. రాబోయేది వర్షాకాలం రోడ్డుపై చెరువు కట్టలు కట్టి నీటిని నిల్వ చేస్తే దోమలకు నివాస ప్రాంతమై చికెన్ గున్యా డెంగ్యూ మలేరియా వంటి రోగాల వ్యాప్తికి కారణమవుతుంది. శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డెంగ్యూ వ్యాప్తి చెందకుండా దోమలు పుట్టకుండా పుట్టకుండా పెద్ద ర్యాలీని ఏర్పాటు చేశారు దోమలకు ఆస్కారం కల్పించవద్దని ర్యాలీ తీస్తూ మీడియాకు కూడా చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో నీళ్లను ఆపి అవి ప్రవహించకుండా మడుగుల తయారు చేస్తే ఇక ప్రయోజనం ఏముంటుంది రోగాలు అంటు వ్యాధులు ప్రభలవా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కాబట్టి మున్సిపల్ అధికారులు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని బాధితులు కోరుతున్నారు. రోడ్లపై మడికట్ల మాదిరిగా కట్టిన వాటిని తొలగించి నీళ్లు సాఫీగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ కు చెందిన గడ్డపారా విష్ణు సాగర్ తండ్రి జి. వెంకటయ్యకు ఎల్ .ఓ సి ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయలు, అల్లాపూర్కు చెందిన ఫయాజ్ షేక్ తండ్రి మొయినుద్దీన్ షేక్కు ఎల్ .ఓ సి ద్వారా రెండు లక్షల రూపాయలచెక్కులను అందజేశారు. అలాగే కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన 10 మందికి సి.యం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన నాలుగు లక్షల 37 వేల రూపాయలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే కృష్ణారావు లబ్ధిదారులకు అందజేశారు.

## సంకష్టహర చతుర్థి వేడుకలు



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం 20వ వార్డు వినాయక గంజ్ లోని గణేష్ దేవాలయం లో పట్టణ సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం వైశాఖమాసం సంకష్ట హర చతుర్థి పూజలు చేసినారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన నిర్వహించారు. ఇట్టి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా షాద్నగర్ విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి రమేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మలగారి సత్యనారాయణ నాయకులను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వన్నాడ వెంకటేష్ గౌడ్, 25వ వార్డు మాజీ కౌన్సిలర్ మాధురినందకిషోర్, అభిలాష్, కోటిలింగం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గోపాల్, అమరలింగేశ్వర ప్రవీణ్, శేరి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, బిక్కుమల్ల శ్రీనివాస్ దంపతులు, ఆగిరు కృష్ణయ్య దంపతులు, శేఖర్ రెడ్డి దంపతులు, సుదీప్ జాదవ్ దంపతులు,నందు, ఆలయ ట్రస్ట్ సభ్యులు కాకునూరి వెంకటేశం గుప్తా,శంకర్ లాల్ లాహెూటి, గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని, టాప్ సన్ టైలర్ వెంకటేష్, చరణ్, కడాల అమర్, ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు..

## మహిళ గ్రామ కమిటీల ఎన్నిక






రంగారెడ్డి జిల్లా జిల్లేడుచౌదర్ గూడా మండలం ముష్టిపల్లి గ్రామంలో జాతీయ బీసీ సేన మండలఅధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్య అతిధిగా షాద్నగర్ అసెంబ్లీ నియోజకవర్గం బీసీ మహిళ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి షాద్నగర్ టౌన్ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజ్ ప్యాట శ్రీకాంత్ ఆంజనేయులు పాల్గొన్నారు కమిటీ ఉపాధ్యక్షురాలు కన్న అరుణ ప్రధాన కార్యదర్శి ఎస్ పుష్పమ్మకార్యదర్శి లచ్చున్న సత్తెమ్మ ఎస్ చెన్నమ్మ నియమించారు.ముఖ్య అతిథి మాట్లాడు తూ మహిళా చైతన్యం పెరగాలని మహిళలందరూ ప్రతి ఒక్కరు ధైర్యంతో ముందడుగు వేయాలని బీసీలందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి మెలగాలని రాజకీయపరంగా ఆర్థికంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సేన ముఖ్య ఉద్దేశమని అభిప్రాయం వెలిబుచ్చారు

## రూ.8 లక్షల ఇత్తడి రథం బహుకరణ

**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :**



సుమారు రూ.8 లక్షల విలువచేసే కాంస్య రథాన్ని అనపర్తి మండలం కుతుకులూరుకు చెందిన కీర్తిశేషులు సత్తి సూర్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందజేశారు. శుక్రవారం కీర్తిశేషులు సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి పద్మావతి, కుమారుడు సత్తి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (దొరబాబు) దంపతులు కుతుకులూరులోని పలు దేవాలయాల ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవం నిర్వహించడానికి వెండి రథాన్ని అందించారు. అనంతరం చెరువు వద్ద గల దేవి ఆలయం లో ప్రత్యేక హెూమం,అన్నసమారాధన నిర్వహించారు. తదనంతరం నూతన కాంస్య రథంలో అమ్మవారికి సన్నాయి మేళం, కోలాటం, డప్పు వాయిద్యాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూకట్పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

**వరదనీటి కాలువల నిర్మాణం వర్షాకాలానికంటే ముందే పూర్తి చేయండి**

**జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కెపిహెచ్బి కాలనీ మే 16**

వర్షకాలానికంటే ముందే వరదనీటి కాలువల నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని మిగిలిన పనులను పూర్తి చేసేందుకు అవసరమయ్యే నిధులను మంజూరు చెయ్యాలని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ని కలిసి కోరారు. కూకట్పల్లి నియోజవర్గం కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబిహా గౌసుద్దీన్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బాబూరావు, మాధవరం రంగారావు లతో కలిసి శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం, పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు కోసం వినతి పత్రాలు అందజేశారు. ప్రధానంగా బాలానగర్, ఫతేనగర్, అల్లాపూర్, బాలాజీనగర్, కెపిహెచ్బి కాలనీ తదితర ప్రాంతాల్లో సగం వరకు పనులు పూర్తయిన వరదనీటి కాలువల నిర్మాణం పనులకు మిగతా నిధులను విడుదల చేసి పనులు వర్షాకాలం లోపు పూర్తయ్యేలా చూడాలని కోరారు. అదేవిధంగా ఫతేనగర్ వద్ద ఆర్ వో బి, ఆర్ యు బి నిర్మాణం త్వరితగతిన పనులు చేపట్టాలని కోరారు. స్మశాన వాటికల అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు. నిధుల కొరత పేరుతో గతంలో చేపట్టిన అనేక పనులను పెండింగ్లో పెట్టారని వాటిని సత్వరం చేపట్టాలని కోరారు. వీధి దీపాల నిర్వహణను గాలికి వదిలేశారని రాత్రివేళల్లో విధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కొన్నిచోట్ల మిగిలిపోయిన సిసి రోడ్ల నిర్మాణం పనులు కూడా చేపట్టాలని కోరారు. డివిజన్ల వారీగా నెలకొన్న సమస్యలను ఆయా కార్పొరేటర్లు కమిషనర్ కు వినతిపత్రం రూపంలో అందజేశారు. వినతి పత్రా స్పందించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్ వెంటనే కూకట్పల్లి జోనల్ కమిషనర్ కు ఫోన్ చేసి ఎమ్మెల్యే సూచించిన పనులకు సంబంధించిన పూర్తి సమాచారం



ఇవ్వాలని, అందుకు అవసరమయ్యే నిధులను కూడా మంజూరు చేయాలని సూచించారు. వారం రోజుల్లో వీధి దీపాల సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**అదనపు అంతస్తులను మాత్రమే సీజ్ చేయండి**

కూకట్పల్లి నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాల పేరుతో సుమారు 44 భవనాలను టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారని, అనుమతులు ఉన్న ఫ్లోర్లను ఏవిధంగా సీజ్ చేస్తారని ఎమ్మెల్యే కమిషనర్ ను ప్రశ్నించారు. పక్క నియోజకవర్గంలోని అనేక కాలనీల్లో ఎలాంటి అనుమతులు లేకుండా జీరో పర్మిషన్ భవనాలు కోకొల్లలుగా ఉన్నాయని వాటిని వదిలేసి అనుమతులు తీసుకున్న భవనాలను ఏవిధంగా సీజ్ చేస్తారని అడిగారు. దీంతో స్పందించిన కమిషనర్ కర్ణన్ జోనల్ కమిషనర్ కు ఫోన్ చేసి అనుమతులు ఉన్న ఫ్లోర్లను వదిలేసి అనుమతులు లేని అదనపు ఫ్లోర్లను సీజ్ చేయాలని ఆదేశించారు.

# ఏనాడైనా మహిళలకే ప్రాధాన్యత

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

**అన్నారంలో ఘనంగా జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం**

**అన్నారంలో ఎమ్మెల్యే కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన మహిళలు**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శంకర్**

**దేశాన్ని కేంద్ర పాలకుల కుట్రలతో సురక్షితంగా ఉంచుతాం**

ఆనాడైనా ఈనాడైనా ఏనాడైనా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని సంక్షేమ పథకాల్లో ముందు వరుసలు మహిళలకే గౌరవం దక్కుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ఫరూక్ నగర్ మండలం అన్నారం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో మహిళలు అత్యధికంగా ఆయా గ్రామాల నుండి తరలివచ్చారు. గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసిన ఎమ్మెల్యే శంకర్ తదితర కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నారం గ్రామంలో భారీ ప్రదర్శన ర్యాలీని నిర్వహించారు. రాజ్యాంగానికి సంబంధించిన పుస్తకాలను గ్రామంలో ప్రదర్శించడం విశేషం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రసంగిస్తూ..

**మహిళలకే పెద్ద పీట**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు పెద్దపీట వేశామని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో వారికి ప్రాధాన్యత ఇచ్చామని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ముఖ్యంగా తెలంగాణ బడ్జెట్ 2025-26 ప్రవేశపెట్టిన సమయంలో కూడా మహిళలకే తొలి ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో నిధులు మంజూరు చేశామని స్పష్టం చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండవ బడ్జెట్ ఈ సంవత్సరం ప్రవేశపెట్టినపుడు మహిళల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని వారికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలపై కీలక కేటాయింపులు చేసారన్నారు. ఇటీవల కేటాయించిన బడ్జెట్లో ప్రభుత్వం ఆరు హామీల అమలు కోసం రూ.56,084 కోట్లుప్రభుత్వం ఆరు హామీల అమలు కోసం రూ.56,084 కోట్లు కేటాయించిందనీ, ఇందులో మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు, గృహ జ్యోతికి రూ.2,080 కోట్లు, సన్న బియ్యం బోనస్కు రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీకి రూ.1,143 కోట్లు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీకి రూ.723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.600 కోట్లతో కీలక కేటాయింపులు చేసారన్నారు. తెలంగాణ విజన్ అయితే రైజింగ్ తెలంగాణ విజన్ కింద ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం నిబద్ధతను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నొక్కిచెప్పారు. ఇంకా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంపై రాష్ట్రం దృష్టి సారించిందని పునరుద్ఘాటించారు. రైతు సంక్షేమం సహా గ్రామీణాభివృద్ధిని బలోపేతం చేయడం లక్ష్యంగా రైతు భరోసా, ఇందిరమ్మ అభయ హస్తం వంటి వివిధ పథకాలకు మద్దతుగా తెలంగాణ



ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రూ.24,439 కోట్లు కేటాయించిందనీ తెలంగాణ బడ్జెట్లో మహిళలకు అగ్ర ప్రాధాన్యత కొనసాగుతోందనీ మహాలక్ష్మి బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ద్వారా ప్రభుత్వం రూ. 5,005 కోట్ల కేటాయించిందనీ, అదనంగా ఉచిత గ్యాస్ పంపిణీ కోసం రూ. 433 కోట్లు కేటాయించారనీ రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉద్యోగ అవకాశాల శాతాన్ని పరిగణనలోకి తీసుకుంటూ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారని కూడా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

**దేశాన్ని రక్షించుదాం..**

బిజెపి కేంద్ర పాలకుల కబంధహస్తాలలో నలిగిపోతున్న దేశాన్ని రక్షించడానికి ప్రజలు ముందుకు రావాలనిఅన్నారు. కార్పొరేట్ రంగ సంస్థలకు దాసోహమైన మోడీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాలతో దేశంలో రాజ్యాంగానికి ఇలాంటి తూట్లు పడకుండా కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుకుంటున్నామని గుర్తు చేశారు. కేంద్రంలో మత జాతి వైరాలను సృష్టిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా ప్రయత్నిస్తున్నారని దీనిని కాంగ్రెస్ అడ్డుకుంటుందని హెచ్చరించారు.కార్పొరేట్ సంస్థల గులా ముగా మారిన కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకే దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామీణ స్థాయిలో తీసుకువచ్చావని చెప్పారు.

**ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన..**

అన్నారం గ్రామంలో ప్రభుత్వ మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని చెప్పి మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తేడా లోపల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి అర్హులకు ఇండ్లు ఇస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు ఉండడానికి ఇల్లు ఎంతో ముఖ్యమని ముఖ్యంగా పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం ఇచ్చి వారిని ఎంతో గౌరవిస్తున్నామని అన్నారు. రాబోయే కాలంలో ఇంకా మరెన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ప్రజల అండదండలు సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు హాజరయ్యారు..





## సిబ్బందితో ఎంపిడిఓ నరేంద్ర రెడ్డి ప్రత్యేక సమావేశం



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి,పెదపూడి) :** పెదపూడి ఎంపీడీవో కార్యాలయంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులకు సంబంధించి సిబ్బందితో ఎంపీడీవో కె నరేంద్రరెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఈ ఏడాది మండలంలో మూడు లక్షల పని దినాలు కల్పించడం, 7 వేల 500 కుటుంబాలకు పని కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా ఇంకా పలు అంశాలపై ఎంపిడివో చర్చించారు.మండలంలో ఉపాధి కూలీలు చేసే పని వ్యవసాయానికి ఉపయోగకరంగా ఉండే విధంగా మట్టి తవ్వకాలు ఉండాలని, పనికి వచ్చిన కూలీలకు మాత్రమే మస్తర్ వేయాలని ఎంపీడీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి, ఏపీవో తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రిని సందర్శించిన ప్రపంచ అందాల భామలు

**హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





7 శతాబ్దాలకు పైగా చరిత్ర ఉన్న పిల్లలమర్రిలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందడి చేశారు. హైదరాబాదులో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన ఓ బృందం శుక్రవారం పిల్లలమర్రిని సందర్శించారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులో బయలుదేరి సాయంత్రం 5 గంటలకు మహబూబ్ నగర్ కు చేరుకున్నారు. తెలంగాణ పండుగల విశిష్టత సంస్కృతిని ప్రతిబింబించేలా సాంప్రదాయ నృత్యాల మధ్య సుందరీమణుల బృందానికి స్వాగతం పలికారు. మొదట శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం మ్యూజియాన్ని సందర్శించారు. కాసేపు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. గిరిజన యువతుల బంజారా నృత్యం చేయగా, మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు వారితో జత కలిశారు. తర్వాత పిల్లలమర్రి మహావృక్షాన్ని వీక్షించారు. చెట్టు యొక్క చరిత్ర, మహావృక్షం పునరుజ్జీవనం గురించి అటవీ శాఖ అధికారి వారికి వివరించారు. నారాయణపేట, గద్వాల చేనేత వస్త్రాలు, హస్తకళలు, కళాకృతులు స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం మర్రి చెట్టు వద్ద గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రపంచ సుందరీమణులకు పాలమూరు గడ్డపై మన చరిత్ర తెలుసుకునేందుకు అతిథులుగా రావడం హర్షనీయ మని అన్నారు. దేశ విదేశాల్లో పిల్లల మరి చరిత్ర ఇతర సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఈ పర్యటన కొనసాగుతుందని ఎమ్మెల్యే శంకర్ అభిప్రాయపడ్డారు. అందాల భామలు ఉమ్మడి పాలమూరు జిల్లాకు రావడం పట్ల శంకర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బండ్లకృష్ణ మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పర్ణికరెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులుఅధికారులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన గండ్ర సత్యం



**తెలుగు వెలుగు మే 16**

శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంకర్పల్లి మండలంలోని మొకిలా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండ్ర సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఎమ్మెల్యే కాల యాదయ్య నియోజకవర్గంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల శ్రేయస్సుకు పాడుతున్నారు, ఆయన అడుగుజాడల్లో నడిచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు, రాబోవు ఎన్నికలు ఎపుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు,

# యువత ఆత్మహత్యల నివారణపై చైతన్య పరచాలి

**జిల్లా మాజీ శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్, కేశంపేట మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**

**డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కుటుంబాన్ని పరామర్శించిన దంపతులు**

షాద్ నగర్ పట్టణానికి చెందిన సామాజిక వేత్త డా. కొమ్ము వెంకన్న బాబు కుటుంబాన్ని పరామర్శించిన రంగారెడ్డి జిల్లా మాజీ శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్, కేశంపేట మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు. శుక్రవారం వారిని కలిసి ధైర్యం చెప్పారు. "ఇలాంటి దుర్ఘటనలు తీవ్ర ఆవేదన కలిగించేవే %-% సమాజంగా మేలుకోవాలి" అని ఆమె ప్రస్తావించారు. ఇటీవల డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కుమారుడు డాక్టర్ మహర్షి ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన నేపథ్యంలో, మాజీ జడ్పీటిసి, తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ అయిన తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి వారి కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఇలాంటి దుఃఖదాయక ఘటనలు మనసును కలచివేస్తాయి. మనం కలసి సమాజంలో ఆత్మహత్యలపై అవగాహన పెంచాలి. క్షణికావేశంలో తీవ్ర నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా పరిస్థితులను ఎదుర్కొనేలా మనం తోడ్పడాలి" అని సూచించారు. డా. వెంకన్న బాబు కుటుంబ సభ్యులను, కీర్తిశేషులు డాక్టర్ మహర్షి సతీమణి డాక్టర్ రజిత ను ఓదార్చిన తాండ్ర విశాల , వారికి అవసరమైన మానసిక బలాన్ని అందించేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి బాధను పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



తాండ్ర శ్రావణ్ రెడ్డి కూడా డా. వెంకన్న బాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజం చైతన్యవంతంగా స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# భారత్‌తో చర్చలకు సిద్ధం, కానీ కశ్మీర్‌పై చర్చ జరగాలి

**పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్**

భారత్‌తో శాంతి చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ గురువారం ప్రకటించారు. అయితే, ఈ శాంతి చర్చలకు కాశ్మీర్ అంశం కూడా ఒక షరతుగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పంజాబ్ ప్రావిన్స్‌లోని కమ్రా వైమానిక స్థావరంలో సైనికాధికారులు, జవాన్లతో ముచ్చటించిన సందర్భంగా షెహబాజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న సైనిక ఘర్షణల నేపథ్యంలో పాక్ ప్రధాని ఈ ప్రతిపాదన చేయడం గమనార్హం. "శాంతి కోసం మేం భారత్‌తో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నాం" అని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. ఈ చర్చలకు కశ్మీర్ అంశం కూడా ఒక ముఖ్యమైన షరతు అని ఆయన పునరుద్ఘాటించారు. కాగా, జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు తమ అంతర్భాగమని, అవి ఎప్పటికీ విడదీయరానివని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. మే 6,7 తేదీల్లో పహల్గామ్ ఉగ్రదాడిలో 26




మంది మరణించిన ఘటనకు ప్రతీకారంగా భారత సాయుధ దళాలు 'ఆపరేషన్ సిందూర్' చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులు చేసి, వంద మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. దీనికి ప్రతిగా మే 8, 9, 10 తేదీల్లో పాకిస్థాన్ పలు భారత సైనిక స్థావరాలపై దాడులకు విఫలయత్నం చేసింది. భారత దళాలు తీవ్రంగా ప్రతిస్పందించి, పాకిస్థాన్‌లోని రఫీకి, మురిద్, చక్లాలా, రహీమ్ యార్ ఖాన్, సుక్కూర్, చునియాన్ వంటి పలు సైనిక స్థావరాలపై ఎదురుదాడులు చేశాయి. ఈ ఉద్రిక్తతల అనంతరం మే 10న ఇరు దేశాల మధ్య ఘర్షణలను ముగించడానికి ఒక అవగాహన కుదిరింది. ఈ పరిణామాల తర్వాత షెహబాజ్ షరీఫ్ సైనిక స్థావరాలను సందర్శిస్తున్నారు. బుధవారం కూడా ఆయన సియాల్‌కోట్‌లోని పస్రూర్ కంటోన్మెంట్‌ను సందర్శించి సైనికులతో మాట్లాడారు

# సింగూర్ ఎడమ కాల్వ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

**చేయితో లేపితే విరిగిన లైనింగ్ బెడ్**

**మంత్రి దామోదర అండతో నాసిరకం సింగూర్ కాలువ పనులంటున్న క్రాంతి కిరణ్**

**సింగూర్ ఎడమ కాలువ పనులు పూర్తి అవినీతి మయం**

**చేతితో కదిపితే పగిలిన లైనింగ్**

**వర్షానికి కొట్టుకుపోయే విధంగా పనులు**

**వర్షం నెపంతో మళ్ళీ ఎస్టిమేషన్ లు పెంచే కుట్ర**

**పధకం ప్రకారమే ఉత్తుత్తి పనులు.**

**మంత్రి భయానికి అటు వైపు చూడ్డానికి భయపడుతున్న ఇర్రిగేషన్ అధికారులు.**

**ఇప్పటికే జరిగిన పనులపై విచారణ చేపట్టి జరిగిన అవినీతి బయట పెడుతూ**

**కాంట్రాక్టర్ మరియు అధికారులపై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్.**



గత తొమ్మిది మాసాలుగా సింగూర్ ఎడమ కాలువ పనులు చేపట్టామంటూ మూడు పంటలకు నీళ్లు ఎగ్గొట్టిన మంత్రి దామోదర రాజనర్సింహ గారు కాల్వ పనుల్లో అవినీతికి పాల్పడుతున్నారని ఆందోల్ మాజీ ఎం ఎల్ ఏ క్రాంతి కిరణ్ ఆరోపించారు. జంగిల్ కటింగ్ చేసి అక్కడక్కడ మట్టి దిబ్బలను లెవెల్ చేసిన కాంట్రాక్టర్ లైనింగ్ ను గట్టిపరిచే బెడ్ ను నాసిరకంగా వేశారని ఆయన ఆరోపించారు. ఈరోజు సింగూర్ ఎడమ కాల్వ పనులను పతిశీలించిన ఆయన అక్కడ జరుగుతున్న పనిని చూసి ఆశ్చర్య పోయారు.

కాలువ లైనింగ్ లో వేసిన బెడ్ ను చేయితో లేపగా అమాంతంగా లేచి వచ్చి విరిగిపోయింది. దీంతో నాసిరకం పనులతో కాల్వ లైనింగ్ నిర్మాణం పూర్తిచేయడానికి కుట్ర చేస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయని క్రాంతి కిరణ్ ఆరోపించారు. ఇప్పటికె వంద శాతం కాలువ నిర్మాణం పూర్తి చేయకుండానే బిల్లులు పొందారని గతంలోనే క్రాంతి కిరణ్ ఆరోపించగా ఈ పనులను కూడా తూ తూమంత్రంగా చేసి 150 కోట్లు మింగే ప్రయత్నం జరుగుతున్నట్టు కనిపిస్తోంది అని ఆయన తాజాగా ఆరోపించారు. తొమ్మిది మాసాలుగా జరుగుతున్న పనులు పై వెంటనే విచారణ చేపట్టి ఎంత మేర పనులు జరిగాయో, ఎంత నిధులు మంజూరు జరిగాయో పూర్తి వివరాలు చెప్పాలంటు డిమాండ్ చేశారు. మంత్రి భినామీలతోనే పనులు చూపిస్తున్నారని జరిగిన పనులపై పూర్తి విచారణ చేపట్టి అవినీతికి పాల్పడ్డ అధికారులపై కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే అవినీతితో జరుగుతున్న నాసిరకం సింగూరు కాలువ పనులను అడ్డుకోవాల్సి వస్తుందంటూ హెచ్చరించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, పుల్కల్ మాజీ ఎం పి టి సి శ్రీనివాస్ చారి, మాజీ సర్పంచ్ సిద్దయ్య, మహేష్, మానిక్ రెడ్డి, శివకాంతం వున్నారు.

# కేసీఆర్, హరీష్ విచారణ లేకుండానే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు !



కాళేశ్వరంలో జరిగిన అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇందులో కీలకంగా వ్యవహరించిన అధికారులందర్నీట్కు ఇప్పటికే కమిషన్ ప్రశ్నించింది. ఇక కీలక నిర్ణయాలు తీసుకున్న కేసీఆర్, హరీష్ రావు, ఈటల రాజేందర్ లను ప్రశ్నించడమే మిగిలిందని అనుకుంటున్నారు. అయితే రాజకీయ నేతల్ని విచారించడం వల్ల లాభం ఏమీ ఉండదనిపైగా ఇది రాజకీయ టర్న్ తీసుకుంటుందన్న ఉద్దేశంతో జస్టిస్ పీసీ ఘోష్ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. రాజకీయ నేతలను విచారించకుండానే.. నివేదిక సమర్పించాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. కేసీఆర్, హరీష్ రావులను విచారణకు పిలిచే అవకాశం ఉందన్న ప్రచారం కొంత కాలంగా జరుగుతోంది. సరైన సమయం చూసి విచారణకు పిలుస్తారని అనుకున్నారు. కేసీఆర్ ను విచారణకు పిలిస్తే అదో సంచలనం అవుతుంది.కానీ అధికార వర్గాల నుంచి పూర్తి సమాచారాన్ని రాబట్టి నిర్ణయాల ద్వారా అసలు తప్పెక్కడ జరిగిందో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక రెడీ చేశారని అంటున్నారు. రాజకీయాలకు అతీతంగా కాళేశ్వరంలో జరిగిన తప్పుల్ని బయట పెట్టాలంటే రాజకీయ లింకుల గురించి వీలైనంత తక్కువ ప్రచారం ఉండేలా చేయాలనుకుంటున్నారు. ఎలా చూసినా.. కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్ గా వ్యవహరించింది కేసీఆర్ కాబట్టి..తప్పులన్నింటికి ఆయనే బాధ్యులవుతారని కాంగ్రెస్ వర్గాలంటున్నాయి.

# విద్యుత్‌ఘాతానికి గుర్రై మహిళ మృతి

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**



విద్యుత్‌ఘాతానికి గుర్రై మహిళ మృతిచెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని వినాయకపురం గ్రామానికి చెందిన వేల్పుల రూప(22) మద్యాహ్నం ఇంటిఆవరణలో బట్టలు ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గుర్రై అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. వెంటనే ఆమెను ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు.

# పేటలో జాతీయ డెంగ్యూ దినోత్సవం



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**

వినాయకపురం ప్రాధమిక వైద్యాధికారి డాక్టర్ రామ్‌దాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో జాతీయ డెంగీ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం వైద్యాధకారి మాట్లాడుతూ ప్రతీ ఏటా అనేక మంది ప్రజలు డెంగీ వ్యాధి బారిన పడి చాలా రకాల ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. అందువల్ల ముందస్తుగా డెంగీపై ప్రజలకు అవగాహన కొరకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతీ ఇంట్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని, ప్రతీ మంగళ శుక్ర వారాల్లో డ్రైడే పాటించాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎటువంటి అనారోగ్యం వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారిని సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యుఓ వెంకటేశ్వరరావు, డిపిఎంఓ మోహన్, హెచ్‌వి దుర్గమ్మ, బేబీ, ఎఎన్ఎంలు, హెచ్ఎలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాలిబన్ విదేశాంగ మంత్రితో జైశంకర్ చర్చలు




భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. చరిత్రలోనే తొలిసారి ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగా మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఫోన్‌లో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పహల్గామ్ ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ స్వాగతించారు. తాలిబన్లతో తాను మాట్లాడిన విషయాన్ని మంత్రి జైశంకర్ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. కాగా, తాలిబన్ ప్రభుత్వంతో న్యూఢిల్లీ మంత్రిత్వస్థాయిలో చర్చలు జరగడం ఇదే తొలిసారి.

# దేశ భద్రతే లక్ష్యంగా ఇస్రో 101వ రాకెట్ ప్రయోగం



**హైదరాబాద్:మే16**

ఈ ఏడాది జనవరిలో 100 వ రాకెట్ ప్రయోగాల మైలురాయిని అందుకున్న ఇస్రో తరువాత రాకెట్ లాంచ్ కు సిద్ధమవుతుంది ఈనెల 18 ఆదివారం శ్రీహరికోటలోని షార్ నుంచి సీఎస్ఎల్ వీ సీ 61ను ప్రయోగించునుండగా.... ఇది ఇస్రోకు 101వ రాకెట్ ప్రయోగం కానుంది. దీని ద్వారా భూ పరిశోధన ఉపగ్రహం రీశాట్ 18 ను కక్ష్యలోకి ప్రవేశ పెట్టనున్నా రు. శనివారం ఉదయం 7:59 గంటలకు ఈ మిషన్ కౌంట్ డౌన్ ప్రారంభం కానుంది.. నిరంతరంగా 22 గంటల పాటు కొనసాగిన తర్వాత ఆదివారం ఉదయం 5:59 గంటలకు రాకెట్ నింగులోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఇస్రో చైర్మన్ నారాయణన్ గురువారం సాయంత్రమే షార్ కు చేరుకున్నారు. ఈ సారి నింగిలోకి ఎన్వీఎస్ 02 శాటిలైట్ వెళ్లనుంది. ఇది నావిక్ రెండో సిరీస్‌కి సంబంధించినది. ఇది ఇచ్చే సమాచారం.. మ్యాప్‌లకు బాగా ఉపయోగపడు తుంది. భూమి, ఆకాశం, నీటిపై ప్రయాణాలకు ఈ శాటిలైట్ దారి చూపిస్తుంది. ఇది మొత్తం 2,250 కేజీల బరువు ఉన్న శాటిలైట్. ఇది భూ కక్ష్యా మార్గంలోకి వెళ్లాక.. జీపీఎస్ సేవల్ని అందిస్తుంది.

# రూ. 100 కోట్ల కస్టమ్స్ డ్యూటీ స్కామ్...

## హైదరాబాదీ లగ్జరీ కార్ డీలర్ అరెస్ట్!

**హైదారబాద్‌లో 'కార్ లాంజ్' పేరుతో కార్ల షోరూమ్ నడిపిస్తున్న బషరత్ ఖాన్**

**అధిక కస్టమ్స్ సుంకాలను తప్పించుకోవడానికి అడ్డదారులు**

**నకిలీ పత్రాలు, తక్కువ విలువ కలిగిన ఇన్‌వాయిస్‌లను ఉపయోగించిన వైనం**

అమెరికా, జపాన్ నుంచి హై-ఎండ్ కార్ల దిగుమతి హై-ఎండ్ వాహనాల విలువను తక్కువగా చూపించి దాదాపు రూ.100 కోట్ల కస్టమ్స్ సుంకాలను ఎగవేసినందుకు హైదరాబాద్ లగ్జరీ కార్ల డీలర్ బషరత్ ఖాన్ గుజరాత్‌లో అరెస్టు అయ్యాడు. అతను అమెరికా, జపాన్ నుంచి హై-ఎండ్ కార్లను దిగుమతి చేసుకోవడానికి నకిలీ పత్రాలు సృష్టించినట్లు అధికారుల విచారణలో తేలింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ప్రకారం, హైదారబాద్‌లో 'కార్ లాంజ్' పేరుతో కార్ల షోరూమ్ నడిపిస్తున్న బషరత్ ఖాన్ అధిక కస్టమ్స్ సుంకాలను తప్పించుకోవడానికి నకిలీ పత్రాలు, తక్కువ విలువ కలిగిన ఇన్‌వాయిస్‌లను ఉపయోగించినట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక దర్యాప్తులో ఈ లగ్జరీ వాహనాలను అమెరికా, జపాన్ వంటి దేశాల నుంచి తీసుకువచ్చినట్లు తేలింది. వాటిని దుబాయ్ లేదా శ్రీలంకకు తీసుకెళ్లి అక్కడ వాటి ఎడమవైపు డ్రైవ్ సిస్టమ్‌ను కుడివైపు డ్రైవ్‌కు మార్చారు. ఆ తర్వాత నకిలీ పత్రాలను ఉపయోగించి వాహనాలను ఇండియాలోకి దిగుమతి చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.ఇలా ఇప్పటివరకు కనీసం 30 హై-ఎండ్ వాహనాలను అక్రమంగా దిగుమతి చేసుకున్నట్లు గుర్తించారు. వీటిలో హమ్మర్ ఈవీ, కాడిలాక్ ఎస్కలేడ్, రోల్స్ రాయిస్, లెక్సస్, టయోటా ల్యాండ్ క్రూయిజర్, లింకన్ నావిగేటర్ వంటి లగ్జరీ మోడళ్లు ఉన్నాయి. గత 10 సంవత్సరాలుగా హైదరాబాద్‌లో లగ్జరీ కార్ల షోరూమ్‌ను నడుపుతున్న బషరత్ ఖాన్ ఒక్కడే అలాంటి ఎనిమిది వాహనాలను దిగుమతి చేసుకున్నాడని, దీని వల్ల రూ. 7 కోట్లకు పైగా కస్టమ్స్ సుంకం ఎగవేతకు పాల్పడ్డాడని అధికారులు




ఆరోపించారు. ఖాన్‌కు అతని వ్యాపార భాగస్వామి డాక్టర్ అహ్మద్ సహాయం చేసినట్లు అధికారులు గుర్తించారు. అతను తన ఫామ్ హౌస్ లో ఇలా అక్రమంగా దిగుమతి చేసుకున్న లగ్జరీ వాహనాలను ఉంచేవాడని తెలిసింది. ఇక, బషరత్ ఖాన్ వద్ద కార్లు కొనుగోలు చేసిన కస్టమర్లలో చాలామంది పన్నులను ఎగవేసేందుకు అతనికి నగదు రూపంలో చెల్లింపులు చేసినట్లు తెలుస్తోంది. ఈ దిగుమతి నెట్‌వర్క్ హైదరాబాద్, ముంబయి, పూణే, అహ్మదాబాద్, బెంగళూరు, ఢిల్లీ అంతటా విస్తరించి ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఖాన్‌ను జ్యుడీషియల్ కస్టడీకి తరలించిన అధికారులు, తదుపరి దర్యాప్తు జరుగుతోందని తెలిపారు.

# ఈడీ అందుకుంటే లిక్కర్ స్కాం.. కిక్కు దిగడం ఖాయం !

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాంపై మెల్లగా దృష్టి సారిస్తోంది. ఇప్పటికే కేసు నమోదు చేసింది. ఇప్పటిదాకా ఏ వన్ నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డి వాంగ్మూలం రికార్డు చేయడానికి కోర్టు అనుమతి తీసుకుంది. ఇదంతా సాంకేతికపరమైన ప్రక్రియ. ఏపీసీఐడీ సిట్ చాలా వరకూ విచారణ చేసింది. వివరాలు సేకరించింది. మద్యం స్కాం ద్వారా కొల్లగొట్టిన సొమ్ము ఎన్నెన్ని కంపెనీల ద్వారా సూత్రధారికి చేరాయో కూడాలెక్క తేల్చింది. దాని ప్రకారమే విచారణ జరుగుతోంది. కుటుంబసభ్యుల పేర్లతో కంపెనీలు ప్రారంభించి మనీ లాండరింగ్ కు సహకరించిన వారంతా ఇప్పుడు బయటకు వస్తున్నారు. భయంతో వణికిపోతున్నారు. జగన్ రెడ్డి తనను నమ్ముకున్న వాళ్లందర్నీ తన అక్రమ సంపాదనకు డ్రైవర్లుగా వాడుకుంటారు. వారి కుటుంబసభ్యులతో కంపెనీలు పెట్టించి.. వాటి ద్వారా డబ్బు సరఫరా చేయించుకుంటారు. తాను గతంలో ఏం చేసి జైలుకెళ్లారో.. వాళ్లతో కూడా అదే చేయిస్తారు. వాళ్లనూ జైలుకు పంపుతారు. జగన్ రెడ్డిని నమ్ముకుని..కాస్త సంపాదించుకున్న అధికారులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి ఇప్పుడు జైలుకెళ్లే దశలో ఉన్నారు. బాలాజీ గోవిందప్ప అనే ఆడిటర్ ఇప్పటికే జైల్లో ఉన్నారు. ఇంకా చాలా మంది దారిలో ఉన్నారు. తప్పించుకోవచ్చని అనుకుంటున్నారేమో కానీ.. అసలు సాధ్యం కాదని చట్టం ఎప్పటికప్పుడు నిరూపిస్తూనే ఉంది. ఈ మొత్తం వ్యవహారంలో అవినీతి అనేది ఓ పాయింట్ అయితే.. డబ్బులు ఎలా రూటింగ్




చేశారన్నది అసలు పాయింట్. అక్రమ సంపాదనతో రాజకీయాలు చేశారు. కావాల్సినంత వెనకేశారు. ఇసుక, మద్యంలలో కేవలం నగదు లావాదేవీలే ఎందుకు జరిగేవో ఈడీ దర్యాప్తులో స్పష్టంగా బయటకు వస్తుంది. ఈడీ దర్యాప్తు పూర్తిగా లావాదేవీల ఆధారంగానే ఉంటుంది. ఇప్పటికే ఈ వివరాలన్నీ ఏపీ సీఐడీ సిట్ సేకరించింది. ఈడీకి ఇచ్చింది. అసలు కథ ప్రారంభం అవడమే మిగిలి ఉంది. ఒక్క సారి ఈడీ దృష్టి సారిస్తే.. ఈ స్కాం దేశవ్యాప్తంగా హెడ్ లైన్స్ కు ఎక్కే అవకాశం ఉంది.

# ట్విస్ట్ ఇచ్చిన సెలెబీ ఏవియేషన్ ఇండియా

## తమది అసలు తుర్కియే సంస్థే కాదని స్పష్టీకరణ

**ఎర్దోగాన్ కుమార్తె తమ బాస్ అనే వార్తలకు ఖండన**

**పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతు నేపథ్యంలో**

**సెలెబీ అనుమతులు రద్దు చేసిన కేంద్రం**




భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సెలెబీ ఏవియేషన్ ఇండియా సంస్థ కీలక ప్రకటన చేసింది. తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ కుటుంబంతో తమకు ఎలాంటి ఆర్థిక, నిర్వహణ పరమైన సంబంధాలు లేవని స్పష్టం చేసింది. తమది అసలు తుర్కియేకు చెందిన సంస్థే కాదని, ఎర్డోగాన్ కుమార్తె తమ బాస్ కాదని వివరణ ఇచ్చింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతు ఇస్తోందన్న ఆరోపణల నేపథ్యంలో ఆ దేశ ఉత్పత్తులు, సేవలను బహిష్కరించాలనే డిమాండ్లు భారత్‌లో ఊపందుకున్నాయి. ఈ క్రమంలోనే సెలెబీ ఏవియేషన్ ఇండియా ఈ ప్రకటన విడుదల చేసింది. కొంతకాలంగా భారత్-తుర్కియే మధ్య సంబంధాలు అంత సానుకూలంగా లేని విషయం తెలిసిందే. ముఖ్యంగా పాకిస్థాన్‌కు తుర్కియే బాహాటంగా మద్దతు పలకడం, పలు అంతర్జాతీయ వేదికలపై కశ్మీర్ అంశాన్ని లేవనెత్తడం వంటివి భారత ప్రభుత్వానికి, ప్రజలకు ఆగ్రహం తెప్పించాయి. దీంతో తుర్కియే సంస్థలను, ఉత్పత్తులను భారత్‌లో నిషేధించాలనే డిమాండ్లు సోషల్ మీడియాతో పాటు వివిధ వేదికలపై బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారతీయ విమానాశ్రయాలలో గ్రౌండ్ హ్యాండ్లింగ్, కార్గో సేవలు అందిస్తున్న 'సెలెబీ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్' (సెలెబీ ఏవియేషన్ ఇండియా) అనుమతులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై స్పందించిన సెలెబీ తమ కార్యకలాపాలు, యాజమాన్యం గురించి కీలక విషయాలు వెల్లడించింది. "మా సంస్థకు తుర్కియే ప్రభుత్వంతో గానీ, ఆ దేశ అధ్యక్షుడు ఎర్డోగాన్ కుటుంబ సభ్యులతో గానీ ఎలాంటి సంబంధాలు లేవు. ఎర్డోగాన్ కుమార్తె మా సంస్థకు బాస్ అంటూ వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదు. అసలు మాది తుర్కియేకు చెందిన సంస్థే కాదు" అని సెలెబీ ఏవియేషన్ ఇండియా తమ ప్రకటనలో పేర్కొంది. తాము అంతర్జాతీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, భారతీయ చట్టాలకు లోబడే నడుచుకుంటున్నామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతు ఇస్తున్న నేపథ్యంలో తమ సంస్థపై అనవసరంగా అనుమానాలు వ్యక్తం చేయడం తగదన్నారు. ప్రస్తుత వివాదం నేపథ్యంలో తమ వ్యాపార కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకు సెలెబీ సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. భారత ప్రభుత్వం అనుమతుల రద్దు చేసిందన్న వార్తలపై సంస్థ ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఈ వార్తలపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

## అంతర్జాతీయ అవార్డు అందుకున్న సీవీ ఆనంద్





దుబాయ్ వేదికగా జరిగిన వరల్డ్ పోలీస్ సమ్మిట్లో హైదరాబాద్ పోలీసులు అంతర్జాతీయ పురస్కారం అందుకున్నారు. డ్రగ్స్ నిర్మూలనలో చేసిన కృషికి నార్కోటిక్ వింగ్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. ఈ క్రమంలో దుబాయిలో జరిగిన వేడుకలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ 'ఎక్సెలెన్స్ ఇన్ యాంటీ నార్కోటిక్స్ అవార్డు'ను అందుకున్నారు. అధికారులు, సిబ్బంది నిరంతర ప్రయత్నాల వల్లే ఈ గౌరవం దక్కిందని ఆయన ట్వీట్ చేశారు.

## మే 20న దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు



రవాణా రంగంపై కేంద్రప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ మే 20న దేశవ్యాప్తంగా బంద్కు ట్రాన్స్ పోర్ట్ యూనియన్లు పిలుపునిచ్చాయి. మోటారు వాహన చట్టంలో చేసిన మార్పులతో స్వయం ఉపాధి అవకాశాలు నశిస్తున్నాయని, రవాణా రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లోకి అప్పగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందనీ ఆరోపిం చారు. ఈ నేపథ్యంలో బంద్ ను సమర్థవంతంగా నిర్వహించి,రవాణా కార్మికుల హక్కులను రక్షించాల్సిన అవసరముందని ప్రజలను కోరాయి.

## కాకాణికి జైలు పిలుపు!



చాలా కాలంగా అజ్ఞాతంలో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డికి అన్ని దారులు మూసుకుపోయాయి. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టి వేసింది. సుప్రీంకోర్టులో ఊరట దక్కుతుందని ఆ తర్వాత బయటకు వచ్చి తొడ కొట్టాలని ఆయన ప్లాన్ చేసుకుంటున్నారు. గతంలో కేసులు పెట్టినా సరే ఇక్కడే ఉంటానని చాలెంజ్ చేశారు. కానీ కేసులు పెట్టి అరెస్టు చేస్తారనే సరికి కనిపించకుండా పోయారు. ఎక్కడ ఉన్నారో ఎవరికీ తెలియదు. అజ్ఞాతంలో ఉండి న్యాయపోరాటం చేశారు. దిగువ కోర్టుల్లో అనకూల ఫలితం రాకపోయే సరికి ఎగువ కోర్టుకు వెళ్లారు. చివరికి సుప్రీంకోర్టు వరకూ వెళ్లారు. ఎక్కడా అనుకూల ఫలితం రాలేదు. ఇప్పుడు పోలీసుల ఎదుట విచారణకు హాజరవడం మినహా మార్గం లేదు. హాజరు కాగానే అరెస్టు చేసి శ్రీకృష్ణ జన్మస్థానానికి పంపుతారు. ఒక వేళ హాజరు కాకపోయినా పట్టుకొస్తారు. ఆయనపై లుకౌట్ నోటీసులు జారీ చేసినందున విదేశాలకు పారిపోయి ఉండరని ఇండియాలోనే ఎక్కడో దాక్కున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు పట్టుకోవాలనుకుంటే కాకాణి ఎక్కడున్నా పట్టుకొస్తారు. అందులో సందేహం ఉండదు. తాను ఎక్కడున్నానో పోలీసులకు తెలియని అనుకోవడం కాకాణి భ్రమ. ఆయనకు న్యాయపరమైన అవకాశాలు ఇవ్వడానికి మాత్రమే ఇంత కాలం చూసీ చూడనట్లుగా ఉన్నారు. ఇప్పుడు ఆయనను అరెస్టు చేసి జైలుకు పంపడం ఖాయం. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు.. అమ్మకాల కేసుల్లో ఆయన నిందితుడు.

## తిరుమలలో భారీ మోసం



తిరుమలలో ఓ భారీ మోసం జరిగింది. శ్రీవారి దర్శన టిక్కెట్లు ఇస్తానని బెంగళూరుకు చెందిన ట్రావెల్ ఏజెంట్ భక్తులను బురిడీ కొట్టించాడు. 36 మంది భక్తుల దగ్గర నుంచి రూ.1.26 లక్షలు వసూలు చేసి.. నకిలీ టిక్కెట్లు ఇచ్చాడు. నకిలి టిక్కెట్లతో క్యూలైన్లలోకి వెళ్లిన భక్తులకు ఆలయ సిబ్బంది చెక్ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తాము మోసపోయామని భావించిన భక్తులు సదరు ఏజెంట్పై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ట్రంప్‌కు ఖతర్ బోయింగ్.. ప్రత్యేకతలు ఇవే




డీలింగ్లో భాగంగా అమెరికాకు ఖతర్ 'బోయింగ్ 747'ను ఇచ్చిన విషయం తెలిసిందే. కానీ నిర్వహణ భారం తప్పించుకునేందుకే %ఖా%కు దానిని అంటగట్టినట్లు వైమానిక రంగ నిపుణులు అంటున్నారు. ఈ విమానాన్ని నడపాలంటే గంటకు రూ.20 లక్షలు ఖర్చవుతుంది. ఇందులో 89 మంది మాత్రమే ప్రయాణించగలరు. ఈ విమానం ఖరీదు అక్షరాల రూ.3,130 కోట్లు. ఇప్పటివరకు ఇది 1,059 గంటలు ప్రయాణించింది. దీనిని విప్పి బిగించడానికి ఐదేళ్లు పడుతుంది.

## సుప్రీంకోర్టు, రాష్ట్రపతి ప్రజాస్వామ్యానికి మంచిది కాదు !



ప్రజాస్వామ్య భారతంలో ఎప్పుడూ లేని విధంగా తన అధికారాలకు సుప్రీంకోర్టు విధించిన పరిమితులపై వివరణ కోరుతూ రాష్ట్రపతి లేఖ రాశారు. ఈ లేఖ అంశం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. రాజకీయాల గురించి పక్కన పెడితే భారత ప్రజాస్వామ్యానికి పునాదుల్లాంటి రెండు వ్యవస్థల మధ్య ఏర్పడిన ఈ దూరం మాత్రం దేశానికి మంచిది కాదు. తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి సంప్రదాయాలను మరిచి రాజకీయాలు చేయాలనుకోవడంతోనే అసలు సమస్య ప్రారంభమయింది. కేంద్రంలో అధికారంలో లేని పార్టీలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్లు రాజ్యాంగాన్ని అతిక్రమిస్తున్నారు. అది ఇప్పుడు మరింత దిగజారింది. ప్రజాప్రభుత్వం చేసిన చట్టాలను గవర్నర్ ఆపేశారు. ఆపినంత కాలం ఆపి తర్వాత రాష్ట్రపతికి పంపి.. సమస్యను మరింత జఠిలం చేశారు. చివరికి ఈ అంశంపై సుప్రీంకోర్టు.. మూడు నెలల్లో గవర్నర్లు, రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని తీర్పు చెప్పింది. రాజ్యాంగం ప్రకారం సుప్రీంకోర్టు తీర్పుపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. సుప్రీంకోర్టుకు ఇలా గడువు నిర్ణయించే అధికారం లేదనేది ప్రధాన వాదన. రాష్ట్రపతి కూడా ఇదే అంశాన్ని వివరిస్తూ మొత్తం పద్నాలుగు ప్రశ్నలతో సుప్రీంకోర్టుకు లేఖ రాశారు. సుప్రీంకోర్టు ఈ అంశంపై ఎలా స్పందిస్తుందో తెలియదు కానీ.. తన తీర్పును సవరించుకుంటే.. రాజ్యాంగాన్ని అతిక్రమించి తీర్పు ఇచ్చినట్లుగా అంగీకరించినట్లు అవుతుంది. సమర్థించుకుంటూ రాజ్యాంగ అధికారాలను రాష్ట్రపతికి వివరిస్తే.. సమస్య మరింత పీటముడి పడుతుంది. ఈ వివాదంపై రాజ్యాంగ నిపుణులు, రాజకీయ నేతలు భిన్నంగా స్పందిస్తున్నారు. ఒక్క సారి ఇలాంటి వివాదం వస్తే పరిష్కరించడం అంత సులువు కాదు. పరిష్కరించకపోతే ప్రజాస్వామ్యంలో అతి పెద్ద సందేహం అలాగే ఉండిపోతుంది. అది డెమెక్రసీకి మంచిది కాదు. ఈ వివాదం త్వరగా సమసిపోవాలని కోరుకుందాం.

## గత ప్రభుత్వాన్ని నిందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం:సబ్బెళ్ళ కృష్ణారెడ్డి

**తెలుగు - వెలుగు,తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని నిందించడమే లక్ష్యంగా టీడీపీ కూటమి ప్రభుత్వం పని చేస్తోందని జరగనిది జరిగినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని తూ.గో.జిల్లా వైసిపి అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి విమర్శించారు.శుక్రవారం కృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి పరాకాష్ట మాజీ ఐఏఎస్ కె ధనుంజయరెడ్డి,మాజీ ప్రభుత్వ అధికారి కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్ అని అన్నారు.అసలు జరగని లిక్కర్ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ, ఎక్కడా ఆధారాలు లేకపోయినా తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు.అందులో అందరి పేర్లు చేరుస్తూ తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తూ తప్పుడు వాంగ్మూలంతో కూటమి ప్రభుత్వం లేని లిక్కర్ స్కామ్ కేసు దర్యాప్తు చేస్తోందని విమర్శలు చేశారు.టార్గెట్‌గా పెట్టుకున్న వారిని అందులో చేర్చి అరెస్టులు చేస్తోందని కృష్ణారెడ్డి చెప్పారు.మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి,మాజీ ప్రభుత్వాధికారి కృష్ణ మోహన్‌రెడ్డి అరెస్టులను వై ఎస్ ఆర్ సి పి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఈసందర్భంగా కృష్ణారెడ్డి అన్నారు.



# మోడీ హయాంలో నిరుద్యోగ భారతం.!

### - ఉద్యోగా,ఉపాధి రంగాలపై వేటు - స్వయం సమృద్ధికి అవకాశాలు మృగ్యం


**న్యూఢిల్లీ:** గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుము కోవడం బిజెపికి అలవాటుగా మారింది. సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఎందుకంటే విలువలు కలిగిన నేతలను పార్టీలో దూరంగా పెట్టారు. కనీసం వారికి మర్యాద ఇచ్చి మాట్లాడే స్థితిలో కూడా లేరు. అందుకే పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవలం ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ ప్రజల ఉసురు పోసు కుంటున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం 45 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు.

రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడం తప్ప మరేమీ లేదు. పెద్దనోట్ల రద్దు నిర్ణయం లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపు తున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీస్తుందన్నది చాలామంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారను కోవడం అవివేకం. నల్లధనాన్ని తవ్వితీయడమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. గత 45 ఏళ్ళ కాలంలో ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ ఓ క్రూరమైన జోక్‌గా మిగిలిపోయిందని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉంది.

# కాంగ్రెస్‌లో హిందుత్వ ఎజెండా

### - హిందుత్వకు అనుకూలమన్న భరోసా - రాహుల్,ప్రియాంకలు హిందుత్వ అనుకూల ధోరణి





**న్యూఢిల్లీ:** త్వరలో జరిగే కొన్ని రాష్ట్రాల ఎన్నికలతో పాటు, 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీని హిందుత్వ అనుకూలవాదిగా సిద్ధం చేయాలని కాంగ్రెస్ ప్లాన్ వేస్తోంది. మోడీని ఢీకొనాలంటే అధికశాంత ఉన్న హిందువుల ఓట్లు ఆకట్టుకోవాలి. అందుకే ఇటీవల హిందూ అనుకూల విషయాల్లో కొంత సాను కూలంగా వ్యవహరిస్తున్నారు. రాహుల్ హిందుత్వవాది అనిపించుకోవాలని పక్కాగా ప్లాన్ వేసినట్లు కాంగ్రెస్ నేతల ద్వారా వెల్లడవుతోంది. ఆలయాలకు వెళ్లడం, పూజ లు చేయడం పెద్దపెద్ద బొట్లు పెట్టుకోవడం వంటివన్నీ అన్నా చెల్లెళ్లు చేస్తున్నారు. ఇటీవల ఫలితాలను బేరీజు వేసుకున్నాక కొంత హిందుత్వ విషయంలో రాహుల్ కూడా ఆలోచన చేస్తున్నట్లుగా క్షేత్రస్థాయికి సమాచారం చేరవేస్తున్నారు. బిజెపిని ఢీకొని అధికారంలోకి రావాలంటే జాతరల్లో ఓట్లను పట్టాలని చూస్తున్నారు. హిందుత్వ ఓట్లు నిజంగానే గంపగుత్తగా బిజెపికి పడివుంటే ఈ దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉండేది కాదు. కానీ ముస్లిం సంతుష్టీకరణపై మాత్రం హిందువుల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ హయాంలో అనేక సందర్భాల్లో ముస్లిల కోసం గీతదాటింది. ఎన్నికల సంవత్సరం ప్రారంభం కావడంతో నేపథ్యంలో బిజెపిని మించి హిందుత్వాన్ని ప్రదర్శించాలని కాంగ్రెస్‌లోని ఓ వర్గం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే రాహుల్‌ను మోడీని మించిన హిందుత్వవాదిగా తయారు చేయాలని చూస్తున్నారు. ఇదిసానుకూల ఫలితం ఇస్తుందా లేదా అన్నది చూడాలి.

నిజానికి దేశానికి ఇప్పుడు ఏం కావాలి... మనం ఏం తప్పులు చేశాం... ఏం చేయలేకపోయాం... గతంలో పదేళ్ల ప్రజలు అధికారం కట్టబెడితే ఎందుకు దేశాన్ని సక్రమంగా పాలించలేక పోయాం అన్న ఆత్మపరిశీలనతో ముందుకు వెళితే తప్ప కాంగ్రెస్ మనుగడ సాధించడం కష్టం. కేవలం గుళ్లుగోపురాలు తిరిగితే ప్రజలు ఓట్లు వేస్తారనుకుంటే పొరపాటు. అలా అనుకుంటే దివంగత పివి నరసింహారావు హయాంలో అయోధ్యలో వివాదాస్పద మసీదు కూల్చివేత తరవాత కాంగ్రెస్ ఓటమి పాలయ్యింది. హిందువులు ఈ విషయంలో పివిని ఆదర్శంగా తీసుకుని, హిందువులకు అతనే ప్రతినిధి అని అనుకుని ఉంటే భారీ మెజార్టీతో మళ్లీ గెలిపించే వారు. కానీ అలా జరగలేదు. దేశంలో బీజేపీ క్రమక్రమంగా ఎదుగుతున్న వైనాన్ని మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గమనించినందువల్లనే బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో ఉదాసీనతతో వ్యవహరించారని, ఆయన వల్లే మైనారిటీలు దూరం అయ్యారని కాంగ్రెస్‌లో ఒక వర్గం ఆనాడు భావించింది. అందుకే తరవాత పివిని దూరం పెడుతూ వచ్చారు. అర్జున్ సింగ్ వంటి నేతలు పి.వి. నరసింహారావు అనుసరించిన హిందూత్వ విధానాలపై లేఖాస్త్రాలు సంధించి ఇరుకున పెడుతూ ఉండేవారు. మాధవరావు సింధియా, చిదంబరం తదితర నేతలు పివిని తక్కువ చేసి చూశారు. పి.వి. హయాంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉన్న గాడ్గిల్ కాంగ్రెస్ రోజురోజుకూ క్షీణించిపోవడానికి కారణం ముస్లింలను బుజ్జగించే ప్రయత్నాలు చేయడమేనని చెప్పేవారు. సోనియా హాయంలో రెండు పర్యాయాలు అధికారం అనుభవించాక ఇంతగా దిగజారి పోవడం ఇదే ప్రథమం. అందుకే కొందరు రాహుల్‌ను హిందూ ప్రతినిధిగా ప్రజలు గుర్తించేలా చేయాలని తపాత్రయపడుతు న్నట్లుగా ఉంది. సోనియా స్వతహాగా క్రిష్టియన్ కావడం, విదేశీ వనిత కావడం వల్ల ఇంతకాలం ఆమె హిందుత్వను అంగీకరించి ఉండకపోయి ఉంటారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది.. ఏం చేయలేక పోయాం అన్న సిద్ధాంతాన్ని పక్కన పెట్టి ముందుకు వెళ్లడం అన్నది సైద్ధాంతిక దిగజారుడు తనంగానే చూడాలి. 2014లో నరేంద్ర మోదీ హయాంలో బీజేపీ ప్రభంజనం వీచిన తర్వాత నుంచీ కాంగ్రెస్‌లో ఈ మేరకు అంతర్మథనం ప్రారంభమైనట్లు సంకేతాలు కనపడుతున్నాయి. అప్పటివరకూ మైనారిటీల మద్దతు పొందేందుకు ఎటువంటి చర్యకైనా పూనుకునే దిగ్విజయ్ సింగ్ వంటి కాంగ్రెస్ నేతల వల్ల తమకు నష్టమే కాని లాభం లేదని కాంగ్రెస్ అధిష్ఠానం భావించే స్థితికి చేరుకుంది. ఈ క్రమంలో ఇటీవల మేనిఫెస్టో కూడా ఆకర్షణీయంగా తయారు చేశారు.

# మతి భ్రమించిన మాటలు !





కెసిఆర్‌తో పాటు ఆయన అనుయాయులు, అనుచరులు కూడా శాపనార్థాలకు అలవాటు పడ్డారు. గత పదేళ్లుగా రాజ్యం అనుభవించిన వారు ఇప్పుడు తట్టుకోలేక పోతున్నారు. అధికారం పోయిందన్న బాధలో ఏదేదో మాట్లాడుతున్నారు. అందుకే తెలంగాణ అంతా ఆగం అయిపోయిందన్న రీతిలో గగ్గోలు పెడుతు న్నారు. ఎపిలో జగన్ కూడా నేను లేకుంటే ఇక అంతే సంగతులని చెబుతున్నారు. అంటే వీరు మేము లేకుంటే రాష్ట్రాలు అతలాకుతలం అవుతాయని, అభివృద్ధి ఆగిపోతుందని భావిస్తున్నారు. తెలంగాణ లో పదేళ్లుగా సాగు,తాగునీటికి ఢోకా లేకుండా చేశామని కెసిఆర్ అంటున్నారు. మరి ఈ మూడు నెలల్లోనే ఆ నీరంతా ఎక్కడికి పోయిందో కెసిఆర్ చెప్పాలి. కాళేశ్వరం అవినీతిపైనా, అఆర్థిక దుస్థితిపైనా నోరు విప్పడం లేదు. రైతుబంధు పేరుతో జరిగిన అక్రమాలపై నోరు మెదపని కెసిఆర్ రేవంత్‌పై దుమ్మెత్తి పోస్తున్నారు. లిల్లీపుట్ ప్రభుత్వం అంటూ విమర్శలు చేస్తున్నారు. తన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న ఎత్తుగడలో భాగంగా విమర్శలకు పదను పెట్టారని భావించాలి. ఎందుకంటే ప్రాజెక్టులు కట్టి ఉంటే నీళ్లు ఏమయ్యాయి. మిషన్ భగీరథ సక్రమంగా ఉంటే ఎందుకు ఈ మూడు నెలల్లోనే పథకం నీరుగారి పోయింది. అంటే పథకం పేరుతో చేసిన ప్రచారం అంతా ఉత్తిదే అని అర్థం చేసుకోవాలి. ఇంతకాలం అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను నమ్మించారని అనుకోవాలి. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశాలపై రెండు మూడు రోజులలో టీవీలలో కూర్చుని మొత్తం చెబుతానని కెసిఆర్ మీడియాతో చెప్పారు. కానీ ప్రకటనలు చేసి..రోజులుగా గడిచిపోతున్నా..ఆయన టీవీల ముందుకు రాలేకపోయారు. లిక్కర్ కేసులో చివరికి కుమార్తె అరెస్టు గరించి కూడా ఒక్క మాట మాట్లాడటం లేదు. కవితను ఈడీ జైలుకు పంపి నెల రోజుల అయింది. ఈ లోపు సీబీఐ కూడా అరెస్టు చూపించింది. అయినా ఎన్నికల బహిరంగసభల్లో కేసీఆర్ రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకుంటున్నారు తప్ప నిజాలు వెల్లడించడం లేదు. రాజకీయ వ్యాఖ్యలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రేవంత్ బీజేపీలో చేరబోతున్నారని ఓ రాయి విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చాక అనేక విషయాలపై ఆరోపణలు వచ్చాయి. అన్నింటికి మించి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దద్దరిల్లుతోంది. ఇలా కేసీఆర్ ఇంకా అనేక కీలక విషయాలపై స్పందించడం లేదు. కూతురు కవిత అరెస్టుపై ఇంతవరకు స్పందించలేదు. తన కూతురు అరెస్టు అక్రమమని కాని సక్రమమని కాని కేసీయార్ ఇంతవరకు మాట్లాడకపోవటమే ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూతురును ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఈడీ, సీబీఐలు అరెస్టులు చేసినా సైలెంట్ గా ఉన్నారు. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారిస్తున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటికే సుమారు పదిమంది పోలీసు అధికారులను అరెస్టుచేశారు. వీరంతా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ప్రత్యర్థుల ఫోన్లను ఎలా ట్యాపింగ్ చేసింది పూసగుచ్చినట్లు చెప్పినట్లు మీడియా లో ప్రచారం జరుగుతోంది. అరెస్టయిన పోలీసు అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం ప్రభుత్వంలోని పెద్దతలకాయ ఆదేశాల ప్రకారమే ట్యాపింగ్ జరిగిందని వాంగ్మూలాలు ఇచ్చారని అంటున్నారు. ఇదే విషయమై మంత్రులు, అధికార కాంగ్రెస్ నేతలు, కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరు లంతా ట్యాపింగ్ కు బాధ్యులుగా కేసీయార్, కేటీయార్, హరీష్ రావులపైనే ఆరోపణలు చేస్తున్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ కు బాధ్యత వహించాల్సింది కేసీయారే అని అందరికీ తెలుసు. పైగా తమ హయాంలో ట్యాపింగ్ జరిగిందని స్వయంగా కేటీయారే అంగీకరించారు. కొడుకు ట్యాపింగ్ జరిగిందని అంగీకరించిన తర్వాత ట్యాపింగ్ జరగలేదని కేసీయార్ అనేందుకు లేకుండా పోయింది. ట్యాపింగ్ తో తనకు సంబంధం లేదని తప్పించుకునేందుకూ లేదు. ఇవన్నీ పక్కన పెట్టి కొత్తగా పల్లవి అందుకున్నారు. ఇప్పుడు కేటీఆర్ తో పాటు కేసీఆర్ కూడా.. రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని అంటున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల రేవంత్ రెడ్డి మీద ప్రజల్లో అపనమ్మకం కలిగించడమా లేక తమకు ఎన్నికల్లో లబ్ది చేకూరుతుందని అనుకుంటున్నారా అన్నది అర్థం కావడం లేదు. రాష్ట్రాన్ని కుదిపివేస్తున్న కీలక అంశాలపై స్పందిం చకుండా రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారంటే.. బీఆర్ఎస్‌కు ప్రజలు ఓట్లు వేస్తారా అన్న ప్రశ్న కూడా సహజంగానే వస్తుంది. కేవలం రాజకీయ ప్రకటనలతో మభ్య పెట్టడం మానుకోవాలి. ఇప్పటికే ఎన్నికల నాటకంలో బిఆర్ఎస్ నేతలు భంగపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడంతోపాటు ప్రజల అభిమానాన్ని చూరగొన్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఇక అంతా బాగు చేశానని ప్రకటించిన సింగరేణి నిధులు కరిగిపోగా.. అప్పుల కోసం వేట మొదలుపెట్టింది. అప్పుల కోసం ఆర్థిక సంస్థల చుట్టూ తిరుగు తోంది. ప్రతి ఏటా భారీ లాభాలను ఆర్జిస్తున్నట్టు ప్రకటనలు చేస్తూనే అప్పుల కోసం అన్వేషించడం మేడిపండు చందంగా కనిపిస్తోంది. ఇచ్చిన హామీలను పక్కన పెట్టడం, ప్రజలను మభ్య పెట్టడం గత పదేళ్లలో కెసిఆర్ బాగా అలవాటు చేసుకున్నారు. ఉన్నది లేనట్లుగా ప్రచారంల చేయడంలో వీరు దిట్టలని తేలిపోయింది. నిజాం షుగర్స్ 9 ఏళ్లయినా తెరుచుకోలేదు. ఆజంజాహీ ముచ్చటేలేదు. ఆసియాలోనే అతి పెద్దదిగా గుర్తింపు పొందిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడి కార్మికులు రోడ్డుపాలయ్యారు. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే మూతపడిన ఈ ఫ్యాక్టరీని తెరిపిస్తామని 2014 ఎన్నికల సందర్భంగా కేసీఆర్ ప్రకటించారు. ఉమ్మడి వరంగల్‌లోని ఏపీ రేయాన్స్ ఫ్యాక్టరీ పరిస్థితి కూడా ఇంతే. తెలంగాణలో మూతపడిన పరిశ్రమల ఊసెత్తని కేసీఆర్ పదేళ్లుగా ప్రజలను మోసం చేశారు. నిజంగానే కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలో మూతపడ్డ పరిశ్రమలను తెరిపించే వారు.ఎన్నికల ముందు చేసే ప్రయత్నాలు ఎప్పటికైనా బెడిసి కొడతాయి. రాజకీయాలు చేయడం వేరు..ప్రజలకు సేవచేయడం వేరు..ప్రజలను నమ్మించి ఓట్లు కొనుగోలు చేయడం వేరు. ఈ ప్రక్రియలో ఎవరు ఎటువైపు అన్నది ప్రజలు గమనిస్తూనే ఉంటారు. అందువల్ల చిత్తశుద్ధితో చేసే ప్రయత్నాలను మాత్రమే ప్రజలు స్వాగతిస్తారు. ఎందుకంటే ఇప్పుడు కెసిఆర్, బిఆర్ఎస్ నేతలు రేవంత్ ప్రభుత్వం విషయంలో చేస్తున్న ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు.

# లోపాలపై ఆత్మపరిశీలన అవసరం !



**హైదరాబాద్:** ఒకప్పుడు సిఎం కెసిఆర్ ఉపన్యాసాలు ఉర్రూతలూగించేవి. తెలంగాన ఉద్యమంలో ప్రజల్లో కదలిక రావడానికి అదే ఉపయోగపడింది. అధికారం రాకముందు వరకు కెసిఆర్ అంటే ప్రజల్లో ఒక ఆరాధనా భావం ఉండేది. తెలంగాణ దీనజనోద్ధారకుడని అంతా భ్రమించారు. అధికారం వచ్చాక కూడా అలాంటి నమ్మకంతోనే ఉంటూ వచ్చారు. కానీ క్రమంగా భ్రమలు తొలగిపోయాయి. ఆయన కూడా ఫక్తు రాజకీయ వేత్త అని తెలుసుకోవడానికి ఎక్కువ కాలం పట్టలేదు. అందరు రాజకీయవేత్తల్లానే కెసిఆర్ వైఖరి కూడా ఉంటోంది. ఇంకొంచెం ఎక్కువగా ..అంటే ప్రజలకు అందనంతగా దూరం తన పరిధిని పెంచుకున్నారు. ప్రజలకు తనకు మధ్య వారధి కట్టుకున్నారు. ప్రజలతో నేరుగా సంబంధాలు లేకుండా చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోవడం, వాటికి పరిష్కారం చూపడం అవసరం. కానీ అలా జరగడం లేదు. ఇకపోతే ఉద్యమంలో తకు చేదోడువాదోడుగా ఉన్న నేతలను పక్కన పెట్టారు. కోదండరామ్ లాంటి వారిని దూరం చేశారు. చివరకు ఈటెల రాజేందర్ లాంటివారిని కూడా పొగబెట్టి పంపించేశారు. అంతకుముందు విజయశాంతిని, నరేంద్రను పంపించేశారు. తెలంగాణ ఉద్యమంతో సంబంధం లేని వారంతా మంత్రులుగా వెలగబెడుతున్నారు. ఇవన్నీ కూడా చిత్రగుప్తుడి చిట్టాల్లా ప్రజల మనసుల్లో బలంగా నాటుకున్నవే. వాటిని తొలగించడం అంత ఈజీ కాదు. ఇకపోతే తెలంగాణ ఉద్యమ సమయంలో అసెంబ్లీలో మాట్లాడినా, బహిరంగ సభల్లో మాట్లాడినా కెసిఆర్ ఉపన్యాసాలకు జనం విపరీతమైన భావోద్వేగాలకు గురయ్యేవారు. రాజీనామాలు చేసి ఉప ఎన్నికలకు వెళితే ఉద్యమనేతగా ఉన్నప్పుడు ప్రజలు పెద్ద ఎత్తున ఆయన సభలకు రావడం కోసం పరుగులు పెట్టేవారు. ఏ నేత అయినా వచ్చి మాట్లాడితే.. కెసిఆర్ ముందు దిగదుడుపే అన్నట్లుండేవారు. కెసిఆర్ సభలో కరతాళ ధ్వనుల మధ్య రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేసేవారు. ఆయన మాట్లాడిన తర్వాత జనం ఆ ప్రసంగాలను నెమరు వేసుకునే వారు. గత ఎన్నికల ముందు వరకు ఆయన ఛరిష్మా చెక్కు చెదరలేదు. బహుశా ఇప్పుడు ఎందుకో కెసిఆర్ ఉపన్యాసాలు రొటీన్‌గా, సాదాసీదాగా అనిపిస్తున్నాయి. ప్రత్యర్థులపై ఆయన ఎంత తీవ్రమైన ఆరోపణలు చేసినా వాటిని జనం అంతగా పట్టించుకోవడం లేదు. డైలాగుల్లో పంచ్ ఉండడం లేదు. ఆయన ఇచ్చే హామీలు, చేసే ప్రకటనలు చూసి జనం నవ్వుకుంటున్నారు. రాజకీయ నాయకుల మాటల్లో, చేతల్లో నిజాయితీ లేకపోతే వారి విలువ ప్రశ్నార్థకం అవుతుందనడానికి కెసిఆర్ అనుసరిస్తున్న రాజకీయ విధానాలే కారణంగా చూడాలి. ఆయన ఒకే ఒక్క గీత గీసుకుని ప్రజలకు దూరంగా ఉండడం, రాజదర్బార్ నుంచి బయటకు రాకవపోవడం, జనంతో మమేకం కాలేక పోవడం వంటివి అలవర్చుకున్నారు. ఇచ్చిన హామీలు కోకొల్లలుగా ఉండడం వంటివన్నీ మైనస్ పాయింట్లుగా చెప్పుకోవాలి. సచివాలయానికి,ప్రగతిభవన్‌కు జర్నలిస్టులను దూరం పెట్టడం, రాజకీయనేతలతో మమేకం కాకపోవడం, సొంత నేతలను కూడా దూరంగా పెట్టడం లాంటి చర్యలను అవలంబించడం వంటివి రాజకీయాల్లో చెల్లవు. ప్రజాస్వామ్యంలో ప్రజలతో ఎంతగా సఖ్యతగా ఉంటే అంతగా జనం ఆదరిస్తారు. అధికారం ఎప్పుడూ మన చెంతనే ఉంటుందని భ్రమించడం మంచిది కాదు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ లాంటి వారు కూడా మట్టి కరిచారు. ఒకప్పుడు ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన నేత కూడా మాట్లాడిందే మాట్లాడుతూ, ఎదుటివారిని అదేపనిగా తిప్పి కొడుతూ, ఇతరుల తప్పులను విమర్శిస్తూ తాను కూడా అదే తప్పులు చేస్తున్నప్పుడు ప్రజలు ఆలోచిస్తారు. వారు మనకన్నా రెండాకులు ఎక్కువే చదివారన్న ధ్యాసలో రాజకీయ నాయకులు ఉండాలి. ఎంతోకాలం బురిడీ కొట్టించలేమని అనుకోవాలి. అలాంటి వారు ప్రజల దృష్టిలో చులకలన కాక తప్పదు. కాళేశ్వరం, నిరతంర విద్యుత్, మిషన్ భగీరథ, పెన్షన్లు వంటివి ఎంతగా అమలు చేసినా ..అవన్నీ కూడా కెసిఆర్ తనకుతానుగా తన గొప్పగా చెప్పుకోవడం సరికాదు. తెలంగాణ ప్రజల జీవితాలను బాగు చేస్తానని ఉద్యమించి వచ్చినప్పుడు గతం కన్నా భిన్నంగా చేయడం కర్తవ్యం. కెసిర్‌ను అవతారా పురుషుడగా ఆయన పరివారం కీర్తించడం కూడా జనాలకు రుచించండం లేదు. కేసీఆర్ ప్రభుత్వాన్ని అత్యంత అవినీతి ప్రభుత్వంగా విపక్షాలు అభివర్ణిస్తున్నాయి. మియాపూర్ భూముల కేసు, నయాం డైరీ, డ్రగ్స్ కేసు, పేపర్ల లీకేజీ కేసు, ఎమ్మెల్యేల కొనుగోలు కేసుల వంటివన్నీ కల్పిత కథలుగా మార్చేశారు. ఇవన్నీ మనం ఎంతగా మర్చిపోయినా జనం మదిలోంచి తుడిపేయలేం. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ నిర్వాసితులను ఎంతగా హింసించిందీ మరచిపోరు. ఇలా ఒక్కో విషయంలో కెసిఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం పోరాడిన జనాలకు ఇచ్చిన బాసలను గుర్తు చేసుకోవాలి. ప్రజలతో ఉంటే వచ్చే ఆనందం వేరు. మాటలతో వారిని ఆనందపుచ్చినా...అది తాత్కాలికమే అని గుర్తించాలి. అవినీతి, అక్రమ సంపాదన ఎల్లకాలం నిలవదు. ఆ సంపాదన నిరంతరం కాపాడదు. విచిత్రమేమంటే కేసిఆర్ చేస్తున్న విమర్శలు పార్టీ కార్యకర్తల్లోనే ఆత్మవిశ్వాసం కలిగించడం లేదు. కేంద్రంపై కావచ్చు, కాంగ్రెస్, బీజేపీలపైనా కావచ్చు..విమర్శలు పెద్దగా రక్తి కట్టడం లేదని గుర్తించాలి. గతంలో కనపడినంత ఊపు క్రమక్రమంగా తగ్గిపోవడానికి ప్రధాన కారణం తెలుసుకోవాలి. ప్రజలతో సయోధ్యను ఏర్పర్చేందుకు అవసరమైనంత వేగంగా చర్యలు తీసుకోవాలి. కోల్పోయిన ఊపును సంపాదించడం సాధ్యమవుతుందా అన్నది కూడా ఆలోచించాలి. అందుకు ఏం చేస్తే మంచిదన్న వివేచన చేయాలి. అయితే ఇక్కడ కెసిఆర్‌ను మించి కాంగ్రెస్, బిజెపి మంచి చేస్తుందని చెప్పడం లేదు. ఎందుకంటే అవన్నీ ఒకే తాను ముక్కులు. కాంగ్రెస గతంలో ఏం చేసిందీ అందరికీ తెలుసు. ఆ పార్టీ నేతలు గొప్పలు చెప్పినా ప్రజలు నమ్మరు. కాకపోతే వారు జనాల్లో ఉంటున్నారు. దేశ రాజకీయ వాతావరణంపై మోదీ ప్రభావం గురించి చర్చ జరుగుతున్నది. తెలంగాణలో కూడా కెసిఆర్‌కు తిరుగులేదన్న చర్చ కూడా ఉంది. ఇవన్నీ విపక్షాల అనైక్యత, బలహీనతగానే చూడాలి. ప్రజలు కేవలం పెన్షన్లు, డబ్బులకే ఓట్లేస్తారని అనుకోరాదు. విపక్షాల నుంచి వచ్చే విమర్శల అఆధారంగా చర్యలు తీసుకోవాలి. ధరణి పొరపాట్లపై ఎదురుదాడి చేయకుండా సరిచేయాలి. చేస్తున్న పనులు మంచివా కావా ఆలోచించాలి. ప్రజల్లో పటిష్టమైన నాయకుడిగా నిలబడ డానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ..లోపాలను సరిదిద్దుకునే సమయమిదే. అప్పుడే రాజకీయాల్లో ఎదురులేని నేతగా ఎదగడానికి ప్రజలు కూడా దోహదపడతారు.

## పౌరసరఫరాల
# అక్రమాలపై నజర్
### పక్కదారి పడుతున్న బియ్యంపై ఆరా



**హైదరాబాద్:** ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్‌పెట్టేందుకు ఐదు బృందాలతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టం చేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలను నిరంతరం పరిశీలిస్తారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకున్నా మార్పు రాకుండా అలాగే రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కఠిన చర్యలు చేపడతారు. అవసరమైతే రైసుమిల్లర్స్, రవాణా గుత్తేదారులపై చర్యలు తీసుకుంటారు. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు అక్కడక్కడ దాడులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టలేక పోతున్నారు. దీంతో అన్ని జిల్లాలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల శాఖ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కఠిన చర్యలు తీఉకుంటున్నారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రైసుమిల్లుల యాజమానులు, బియ్యం రవాణా గుత్తేదార్లు, చౌక ధరల దుకాణ డీలర్ల అక్రమాలను అరికట్టడమేగాక నాణ్యమైన సరకులను సరఫరా చేయడం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గట్టిగా పనిచేస్తోంది. పౌర సరఫరాల విభాగంలో వివిధ స్థాయిలో వాటి పనితీరుపై తనిఖీలు నిర్వహిస్తారు.

# అక్షరాస్యత ఉద్యమంగా సాగాలి !



**హైదరాబాద్:** అక్షరాస్యత వందకు వందశాతం సాధిస్తే ఏ దేశమైనా అభివృద్ధిలో దూసుకుని పోతుంది. అక్షరాస్యత తోనే సమాజ పురోగతి సాధ్యమవుతుంది. ఆరోగ్యపరంగా కూడా సమాజం బాగుపడుతుంది. ఏటా అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం జరుపుకుంటున్నా...లక్ష్యం మాత్రం నెరవేరడం లేదు. అక్షరాస్యతను వ్యక్తులు, సంఘాలకు అందించటం లక్ష్యంగా పాలకులు ముందుకు సాగాల్సి ఉంది. అక్ష్యరాస్యతా ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే, ఇది పిల్లల విద్యపైనేగాకుండా, వయోజన విద్య మీద కూడా దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. 1965లో యునెస్కో ప్రతిపాదనతో సెప్టెంబర్ 8, 1966న మొట్టమొదటి సారిగా ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం జరుపుకున్నారు. 2003-12 దశకంను యునైటెడ్ నేషన్స్ అక్షరాస్యత దశకంగా యునెస్కో ప్రకటించింది. ఆ దశకం అంతా లిటరసీ ఇనిషియేటివ్ ఫర్ ఎంపవర్‌మెంట్ పక్రియ ద్వారా అక్షరాస్యుల సంఖ్యను పెంచటానికి కృషి చేసింది. ఢాకాలో జరిగిన కార్యక్రమంలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, యునెస్కో డైరెక్టర్ జెనరల్ ఇరిన బొకోవా కలసి 2014 యునెస్కో అంతర్జాతీయ అక్షరాస్యత బహుమతిని అందించారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినం వేడుకలు వివిధ దేశాలలో ప్రత్యేక నేపథ్యాలుగా అందరికీ విద్య అనే లక్ష్యాలను చేరవేసే కృషి చేస్తున్నాయి. ఇతర యునైటెడ్ నేషన్స్ కార్యక్రమాలు యునైటెడ్ నేషన్స్ అక్షరాస్యత డికేడ్ నిర్వహిస్తున్నవి. మనదేశమే తీసుకుంటే ప్రభుత్వాలు విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయిస్తున్నాయి. వయోజనన విద్యావ్యాప్తకి గతంలో జరిగిన ప్రచారం కూడా జరగడం లేదు.నేటికీ ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చడం లేదు. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలంగాణలో కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్యవైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్టాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ది లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా? అన్న చర్చ సాగింది. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌలిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? రీతిలో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను సిద్దం చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడ తాయని అందరి అభిప్రాయం. నిపుణులు కూడా మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు.బోధన వేరని ఆయన అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో ఆసక్తి ఉండాల్సిందే. కానీ బోధన మాతృభాషలో కొనసాగాలి. ప్రతి ఒక్కరికి విద్య అన్నది నిర్బంధం కావాలి. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి. ప్రపంచంలోనే అనేక దేశాలు, అందులో అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాషలోనే ప్రాథమిక విద్యను బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటు న్నాయి. రష్యా,జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమం లోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాషలోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. భారతీయుడి ఆలోచన బ్రిటీష్ వాడిదిగా ఉండాలనే లక్ష్యంతో మెకాలే విద్యా విధానం ప్రవేశ పెట్టారు. మనగురుకుల విద్యను దెబ్బతీయాలన్న సంకల్పంతో ఆ పనిచేశాడు. తన ఆలోచనలతో ప్రభావితం చేసి భారతీయులను శాశ్వతంగా బానిస మనస్తత్వంతో బతికేలా కుట్ర చేశారు. ప్రజలంతా ఒక్కటై తనపై తిరగబడకుండా 3 లేక 4 భాషల ప్రజలను ఒక ప్రావిన్స్‌లో ఇరికించారు. ఈ కుట్రను భగం చేసి అందరినీ ఒక్కటి చేసేందుకే మాతృభాషా ఉద్యమాలకు జాతీయో ద్యమం పిలుపునిచ్చింది. అందువల్ల ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదం కావాలి.అది దేశంలో జాతీయోద్యమంగా సాగాలి.

తెలుగు-వెలుగు
శనివారం 17-5-2025



## మొక్కుబడిగా జాతీయ కాలుష్య

# నియంత్రణ దినోత్సవం !

ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కఠిన



చర్యలకు ఉపక్రమించడం లేదు. గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్నా కారణాలను గుర్తించి నివారణ చర్యలను పట్టించుకోవడం లేదు. ఇంతకన్నా దారుణం మరోటి కాదు. సుప్రం మొట్టికాయలు వేస్తున్నా పట్టింపు లేకుండా పోయింది. పాలకుల నిర్లక్ష్యానికి ఇంతకన్నా నిదర్శనం లేదు. మనది వ్యవసాయిక దేశం..వ్యవసాయమే మన ప్రధాన వనరు. మనకున్న భూమి, నీటి వసతులు ఎంతో విలువైనవి, సారవంతమైన నేలలు, సహజ జలవనరులు మనసొంతం. భారతదేశం అనాదినుంచి వ్యవసా యన్ని ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతోంది. వ్యయసాయాన్ని నమ్ముకున్న మనం.. వ్యవ సాయాధారిత రంగాలనే ఎంచుకోవాలి. మానవులను కబళించే..ఆరోగ్యాన్ని హరించే పరిశ్రమల జోలిక వెళ్లకుండా ప్రజలు చైతన్యం కావాలి. పరిశ్రమలను కొనితెచ్చుకుని అనారోగ్యం తో జీవించడం అసవరమా అని ఆలోచించాలి. విషతుల్య పరిశ్రమలకు వ్యతిరేకంగా పోరాడాలి.అవసరమైతే వాటిని మూసివేయించాలి. కేవలం వ్యవసాయంతో పాటు,అనుబంధ రంగాలకు మాత్రమే ప్రోత్సాహం ఇచ్చుకునేలా చూడాలి. లేకుంటే మన వనరులు కలుషితం కాగలవు. ఇప్పటికే మన నదులు కలుషితం అవుతున్నాయి. దేశంలో కాలుష్యం పెరగకుండా, కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటే తప్ప మనుగడ సాధ్యం కాదు. అయితే మధ్యలో వచ్చిన పాలకులు కక్కుర్తిపడిన ఖర్మానికి ప్రజలు కష్టాలు, నష్టాలు అనుభవించాల్సి వస్తోంది. దేశ జనాభా పెరుగుతున్నా మనకు సరైన పౌష్టికాహారం నేటికీ అదండం లేదు. ఈ క్రమంలో మనమంతా చైతన్య వంతులం అయ్యి మన సహజ వనరులు కలుషితం కాకుండా కాపాడు కోవాల్సి ఉంది. కొండలుగుట్టలను కాపాడుకోవాలి. అడవుల ను రక్షించుకోవాలి. అడవులను, కొండలను నరకడం కూడా పర్యావరణ విధ్వంసం కిందకే వస్తుంది. కాకినాడ తీరంలో మడ అడవులను నరకడంతో ఎన్నో దుష్ఫలితాలు ఎదుర్కొంటున్నాం. మట్టి కలుషితం అయినా, నీరు కలిషితం అయినా మన జీవన మనుగడ ప్రశ్నార్థకం కాగలదు. అయితే ప్రభుత్వాలు ఇబ్బడిముబ్బడి గా కాలుష్యం వెదజల్లే పరిశ్రమలకు అనుమ తులు ఇవ్వడం వల్ల మన నీను, భూమి కలుషితం అవుతోంది. పర్యావరణ కాలుష్యం ఎక్కువై ప్రపంచ మానవాళి పలు అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకొవటమే కాకుండా మార్కెట్లో మానవ వనరుల కొరతకు దారి తీస్తుంది. పారిశ్రామిక వ్యర్థాలను ఇబ్బడి ముబ్బడిగా పడేయడం వల్ల సిరులు పండే నేల,జీవాధారమైన నీరు కాలుష్యమౌతుంది. వాహనాలు, పరిశ్రమలు వదిలే పొగగాలి కాలుష్యాన్ని తద్వారా ఉత్పన్నమయ్యే వేడి సమీప ప్రాంతాల జలాశయాల ఉష్ణోగ్రతను పెంచడం ద్వారా ఉష్ణ కాలుష్యాన్నీ పెంచుతోంది. ఈ విధంగా మనం చేస్తున్న అకృత్యాల వల్ల కార్బన్ ఉద్గారం ఎక్కువ కావడం తో వాయు కాలుష్యం ఏర్పడి వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. వాయు కాలుష్యం వల్ల శ్వాస కోశ వ్యాధులు,వివిధ రకాల మెదడు, గుండె సమస్యలు పెరుగుతున్నాయి. వాయు కాలుష్యం పెరిగి తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులు, ఉబ్బసం, మెదడులో రక్తం గడ్డ కట్టడం, కంటిచూపు మందగించడం లాంటిరుగ్మతలు ఎక్కువ అవుతున్నా యని అనేక ఆరోగ్య సర్వేలు వెల్లడించాయి. నేడు మనం నిత్యం వాడే పాలు పండ్లు కూరగాయలు కలుషితమౌతున్నాయి. అలాగే పండించే పంటలు కాష్యంబారిన పడుతున్నాయి. ఈ పదార్థాలు తినడం వల్ల కూడా విపరీతమైన ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకుంటున్నాం. కాలుష్యం ఫలితంగా ప్రపంచంలో మానవజాతి నయం చేయలేని భయంకర రోగాలబారిన పడి వైద్య, ఆరోగ్య రంగానికి సవాల్‌గా పరిణమిం చడం చూస్తున్నాం. అతి పారిశ్రామికీకరణ అన్నది మానవాళిని దెబ్బతీస్తుందని గుర్తించాలి. పచ్చని పంట పొలాలు విషతుల్యం అవుతాయి. ఇటీవల విశాఖలో జరిగిన గ్యాస్ లీకేజ్ ఘటన తక్కువదేమీ కాదు. ఇలాంటి పరిశ్రమలు అవసరమా అన్నది ఆలోచన చేయాలి. మనకున్న భూమిని, ప్రకృతిని కాపాడుకునేందుకు గట్టి సంకల్పం కావాలి. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు, అడవుల విధ్వంసం, పట్టణీక రణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖం డ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తి నప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంక పర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు.

# వేతనాల్లో లింగ వివక్ష తొలగిపోయేది ఎప్పుడు!



ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో లింగ వివక్ష స్పష్టంగా కనిపిస్తుంది. కాకపోతే కాస్త ఎక్కువ తక్కువల అంతే! అయితే వివక్షను అంతానికి పాలకులు ఎప్పటికప్పుడు ప్రతిన బూనుతూనే ఉన్నారు. కానీ ఫలితం ఏక్కడ? అన్ని రంగాలలోనూ వివక్ష కొనసాగుతూనే ఉంది. ..అంతే బలంగా. ప్రజల సంగతి పక్కన పెడితే.. మరి ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయ్! అవి చెబుతున్న మాటలకు వాస్తవ పరిస్థితికి పొంతన ఉండటం లేదు. ముఖ్యంగా వేతనాల విషయంలో తీవ్ర వివక్ష ప్రదర్శిస్తున్నారు. సమాన పనికి సమాన వేతనమన్న సూత్రం అపహాస్యానికి గురవుతోంది. వేతనాల్లో లింగ వివక్షతో పాటు సామాజిక వివక్ష కొనసాగుతోంది. ఒకే పనిచేసే ఉన్నత కులస్తులకు, అదే పని చేసే దళిత కులాలకు మధ్య వేతనాల్లో వ్యత్యాసం ఉంటుండగా, అక్కడ కూడా పురుషుల కన్నా స్త్రీలకు తక్కువ వేతనం లభిస్తోంది. తక్కువ ఆదాయం వచ్చే పనుల్లో ఈ వివక్ష చాలా ఎక్కువగా ఉంటోంది. అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఎంఎ÷–లారుమెంట్ విభాగం దేశ వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన సర్వేలో ఈ విషయం నిర్ధారణ అయింది. కులం ఆధారంగా, మతం ఆధారంగా ఈ వివక్ష కొనసాగుతుంది. అధిక జీతాలు పొందే ఉద్యోగాల్లో తప్ప మిగిలిన అన్ని రకాల ఉద్యోగ, ఉపాధి పనుల్లోనూ మహిళలకు పురుషుల కన్నా తక్కువ వేతనాలు అందుతున్నాయి. బాగా చదువుకుని ఉన్నతస్థాయి ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు వేతనాల గురించి సంబంధిత యాజమాన్యాలతో బేరమాడే శక్తి ఎక్కువగా ఉందని, అందువల్లే ఉన్నతస్థాయిలో వివక్ష కనిపించడం లేదని ప్రేమ్‌జీ యూనివర్సిటీ చేసిన అధ్యయనాన్ని విశ్లేషించిన జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ న్యూ ఎకనమిక్స్ స్టడీస్‌లోని ఇన్‌ఫో స్పియర్ టీమ్ పేర్కొంది. ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం అధ్యయన నివేదిక, జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ విశ్లేషణలు 'సామాజిక గుర్తింపు భారతదేశంలో ఇంకా కీలక పాత్ర పోషిస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంలోనే కాదు. వేతనాల్లోనూ దీని ప్రభావం కనిపిస్తోంది. కొన్ని రకాల పనుల్లో కొన్ని సామాజిక వర్గాలే కనిపిస్తున్నాయి. ఆ పనుల్లో కూడా స్త్రీ, పురుష వివక్ష కనిపిస్తోంది.' అని పేర్కొన్నాయి. స్వయం ఉపాధి రంగంలో అవే పనులు చేసే పురుషుల కన్నా స్త్రీలకు 40 శాతం తక్కువ సంపాదన ఉందని ఈ సర్వేలో తేలింది. క్యాజువల్ వేజ్ ఉద్యోగాల్లో 64 శాతం, సాధారణ వేతన పనుల్లో 76శాతం ఈ వ్యత్యాసం కనిపిస్తోందని ఈ సర్వేలో తేలింది. అంటే రోజువారి వేతనాల ప్రాతిపదిక పొందే ఉపాధి పనుల్లో వివక్ష అధికంగా ఉంది. ప్రతి కులంలోనూ పురుషుల కన్నా మహిళలకు తక్కువ వేతనం లభిస్తోంది. సాధారణ వేతనాల్లో ఇలా...రెగ్యులర్ వేజ్ (సాధారణ వేతనాల) విభాగంలో ఎస్‌సి, ఎస్‌టిలకు నెలకు 13,735 రూపాయలు వేతనం లభిస్తుండగా, ఇతరులకు 18,005 రూపాయలు వేతనం లభిస్తోంది. ఈ విభాగంలో హిందువులకు 17,197 రూపాయలు నెలకు సగటున లభిస్తుండగా, ముస్లింలకు 13,550 రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి. మొత్తంమీద పురుషులకు 17,910 రూపాయలు సగటు వేతనం లభిస్తుండగా, స్త్రీలకు 13,666 రూపాయలు దక్కుతున్నాయి. స్వయం ఉపాధి రంగంలో ...సొంతంగా ఏదోఒక పనిచేసుకుని పొట్టపోసుకునే వారి సంపాదనలోనూ అంతరాలు ఉన్నాయి. ఒకే రకమైన పనిచేస్తున్నా ఎస్‌సి, ఎస్‌టిలకు 8,271 రూపాయలు నెలకు లభిస్తుండ గా, ఇతరులు 11,539 రూపాయలు సంపాదిస్తున్నారు. హిందువులకు సగటున 10,663 రూపాయలు లభిస్తుండగా, ముస్లింలకు 10,395 రూపాయలు మాత్రమే లభిస్తోంది. ఈ విభాగంలో పురుషులతో పోలిస్తే మహిళల సంపాదన చాలా తక్కువగా ఉంది. పురుషులు సగటున 12,099 రూపాయలు సంపాది స్తుండగా, మహిళలకు కేవలం 4,809 రూపాయలు మాత్రమే దక్కుతున్నట్లు ఈ అధ్యయనం తేల్చింది. చిన్న వ్యాపారులు చేసుకునే మహిళలు అధిక వివక్షకు గురికావాల్సివస్తోంది. వీరికి రుణాలు లభించడం కూడా కష్టమవుతుంది. కుల,మతాలకు అతీతంగా మహిళల పట్ల ఈ వివక్ష కొసాగుతోంది.క్యాజువల్ వేతనాల్లో ...క్యాజువల్ వేతనాల విభాగంలో ఎస్‌సి,ఎస్‌టిలకు రోజుకు సగటున 309 రూపాయల వేతనం లభిస్తుండగా, ఇతరులకు 344 రూపాయలు లభిస్తుంది. మొత్తంమీద పురుషులకు 358 రూపాయలు వేతనం వస్తుండగా. స్త్రీలకు 230 రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి. ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ మహిళలు పురుషుల కన్నా కొంత వెనుకబాటుకు గురై ఉన్నారని ఈ అధ్యయనం పేర్కొంది. తరతరాలుగా సమాజంలో పేర్కొన్న భావజాలం దీనికి కారణమని నిర్ధారించింది. మూడవ, నాల్గవ దశకంలో ముస్లింల సంపాదన హిందువుల సంపాదనలో 94 శాతంగా ఉండేదని ప్రస్తుతం అది 74 శాతానికి పడిపోయిందని నివేదిక తెలిపింది. కొన్ని పనుల్లో ముస్లింలు హిందువుల కన్నా ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ వెనుకబాటుతనం మాత్రం ముస్లింలలోనే అధికంగా ఉందని నివేదిక పేర్కొంది. హిందు, ముస్లిం కార్మికుల మధ్య పెరుగుతున్న ఈ అంతరం ఆందోళన కరంగా ఉందని నివేదిక పేర్కొంది. ప్రభుత్వాలు ఈ వాస్తవాలను గుర్తించి ప్రభుత్వాలు చిత్త శుద్ధితో వ్యవహరించాల్సి వుంది.

# ప్రపంచ దేశాలపై మరోసారి ముడి చమురు భారం




ప్రపంచ మార్కెట్లో మరోసారి ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుత ట్రెండ్ మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ అంచనాలకు భిన్నంగా ఉంది. సౌదీ అరేబియా, రష్యా, ఇతర చమురు ఎగుమతిదేశాలు(ఒపెక్) ఉత్పత్తిని తగ్గించగా అమెరికా పెంచినప్పటికీ జూన్ నెల నుంచి ఇప్పటి వరకు 30శాతం పైగా ధరలు పెరిగాయి. ఇది ఆందోళన కలిగిస్తోంది. నిరుడు బ్యారెల్‌ధర 110 డాలర్ల వరకు వెళ్లింది. ఇక ప్రస్తుతం ప్రామాణిక బ్రెంట్ రకం ధర 90–100 డాలర్ల మధ్య దోబూచులాడుతోంది. గత వారం 97 డాలర్ల వరకు వెళ్లింది. ఈ ఏడాది చమురుధర వందడాలర్ల మార్క్ వద్ద స్థిరపడుతుందని అంచనా. అదే నిజమైతే అభివృద్ధి చెందుతున్న దేశాలకు కష్టమే అని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. చమురు ధరల తగ్గుదల ఎగుమతి మీద ఆధారపడిన దేశాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్న కారణంగా అవి ఉత్పత్తిని తగ్గించి ధరలను పెంచుకోవాలని చూస్తున్నాయి. అలాగే, అమెరికా తన వ్యూహాత్మక చమురు నిల్వల విధానంలో భాగంగా చమురునిల్వలను పెంచుకుంటోంది. ప్రస్తుతం అమెరికా చమురు నిల్వలు నాలుగు దశాబ్దాల కనిష్టానికి పడిపోయాయి. తిరిగి వాటిని నింపుతున్నప్పటికీ అవి 2021నాటి స్థాయికి మాత్రమే చేరతాయనే అంచనాలు ధరలు పెరగటానికి ఒక కారణం. ఒపెక్ దేశాలు ఉత్పత్తిని తగ్గించటం

మరొక కారణమైతే చైనాలో ఆర్థిక వృద్ధి మందగించిందనే ప్రచారం జరుగుతున్నప్పటికీ ..అక్కడే గిరాకీ ఏర్పడనుందనే అంచనాలు కూడా చమురు ధరలు పెరగటానికి దోహదం చేస్తున్నాయి. ప్రస్తుతం అమెరికా రోజుకు పదమూడు మిలియన్ బ్యారెల్స్ చమురు ఉత్పత్తి చేస్తోంది. వచ్చే ఏడాది సగటున నెల వారీ అదే మాదిరి కొనసాగవచ్చని చెబుతున్నప్పటికీ జెపి మోర్గాన్ సంస్థ విశ్లేషకులు చమురు ధర 2026 నాటికి 150 డాలర్లకు చేరవచ్చని అంచనా వేశారు. వచ్చే ఏడాది 90 నుంచి 110 డాలర్ల మధ్య మారవచ్చు. వీరి అంచనాలను నిజం చేస్తూ.. గత వారం 93.55గా ఉన్న ధర ఉన్నట్టుండి 97 డాలర్ల వరకు వెళ్లింది. దాంతో, ఈ ఏడాది వంద డాలర్లకు మించకపోవచ్చని ఫిబ్రవరిలో వేసిన అంచనాలు తప్పుతున్నాయి. డిమాండ్- సప్లయ్ మధ్య లోటు 2025లో రోజుకు 1.1 మిలియన్ బ్యారెళ్లుగా ఉంది. 2030 నాటికి 7.1మిలియన్ల పీపాలకు పెరగవచ్చని జెపి మోర్గాన్ అంచనా. అందువలన చమురు ధరల్లో స్వల్ప ఎగుడు దిగుళ్లు తప్ప పెరిగేందుకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. గత ఏడాదిన్నర కాలంగా ధరలు తగ్గిన కారణంగా తమ లాభాలకు గండిపడుతుందనే ఉద్దేశ్యంతో కడుపు నిండిన అమెరికా చమురు సంస్థలు అసలు ఉత్పత్తినే తగ్గించి వేశాయి. ఇప్పుడు పెరుగుతుండటంతో రిగ్గుల దుమ్ము దులుపుతున్నాయి. రష్యా చమురు ఎగుమతుల నిషేధం కొనసాగుతుందనే ధైర్యం కూడా దీనికి దోహదం చేస్తోంది. కాబట్టి, అసలే అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక వృద్ధి రేటు చమురు ధరలతో మరింత కుదేలు కావటం ఖాయం. ఆచరణలో అది సామాన్యుల మీద భరించలేని భారాన్ని మోపుతుంది. మనదేశంలోని 42 శాతం కుటుంబాలు ఆమేరకు ఇతర ఖర్చులు తగ్గించుకుంటాయని గతేడాది లోకల్ సర్కిల్స్ సర్వే వెల్లడించింది. ఇప్పటికే డాలరు విలువ పెరగటం, భారత్ వంటి దేశాల కరెన్సీల విలువలు పతనం కావటంతో చమురు కొనుగోలు భారమవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలతో నిమిత్తం లేకుండా పెట్రోలు, డీజిలు మీద భారీ ఎత్తున సెస్‌లను పెంచి గడచిన తొమ్మిది సంవత్సరాలలో దాదాపు 30లక్షల కోట్ల రూపాయల మేరకు జనం మీద భారం మోపిన సంగతి తెలిసిందే. ఇక, ద్రవ్యోల్బణంతో పోలిస్తే నిజ వేతనాలు తగ్గి జనం జేబులకు చిల్లుపడింది. ఈ పరిస్థితిలో చమురు మీద పన్నులు తగ్గిస్తే జనానికి ఉపశమనం. కానీ, మోడీ సర్కార్ ఆ పనిచేస్తుందా?

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శనివారం 17-5-2025



## గ్రామాల నిర్లక్ష్యంతోనే సమస్యలు

దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై



ప్రభుత్వాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదు. గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరిగితేనే జాతీయ అభివృద్ధి సాధ్యమన్న కనీస పరిజ్ఞానం పాలకులకు లేకుండా పోతోంది. వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున్న ప్రోత్సహించే కార్యాక్రమాలు చేపట్టడం లేదు. దీంతో ఉద్యోగాల కోసం ప్తి ఒక్కరూ పట్టాణలపై ఆధారపడాల్సి వస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నది చాణుక్యుడి కాలం నుంచి అమల్లో ఉంది. చాణుక్యుడు ఈ సూత్రం ఆధారంగానే గ్రామాలను బలోపేతం చేయాలని సూచించారు. ఆయన ఆర్థ శాస్త్రంలో ఎలాంటి ఆర్థిక వ్యవస్థ అవసరమో సూచించారు. ఎలాగైతే మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుందో తెలిపారు. కానీ పాలకులు దానిని పాఠ్యపుస్తకాల్లోంచి తీసేసారు. తమ మెదళ్లోంచి తీసేసారు. దాన్ని అమలు చేయాలన్న విషయాలను మరిచారు. నిజానికి దేశం బాగుడాలంటే గ్రామాలు బలపడాలి. గ్రామాలు ఆర్థికంగా వృద్ధి చెందాలి. వ్యవసాయం అందుకు ఆలంబన కావాలి. అన్నదాతలు ఆర్థికంగా బలపడితేనే అనుబంధ రంగాలకు ప్రాధాన్యం పెరుగుతుంది. అయితే వ్యవసాయికంగా మనం పంటల ఉత్పత్తిలో చూపిస్తున్న శ్రద్ధ వ్యవసాయ అనుబంధరంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అన్ని విధాలుగా మనమంతా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఒక్క సూత్రాన్ని పాటిస్తే పంట ఉత్పత్తులతో పాటు..నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడమే గాకుండా... గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడగలం. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. దీనికితోడు గ్రామాల్లో ఏం జరగాల్లో ఇక్కడి నుంచి రిమోట్ ద్వారా నిర్దేశించడం, కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించడం వంటి చర్యల కారణంగా ఇంకా వలసలు పెరిగి పట్టణాలపై ప్రజలు ఆధారపడు తున్నారు. ఈ కారణంగానే గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగావకాశాలు రావడం లేదు. ఈ కారణంగానే గ్రామాల్లో కూలీల సమస్య తీవ్రంగా మారింది. గ్రామాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారు. దీంతో పట్టణాలపై భారం పడుతోంది. దీనిని ప్రభుత్వాలు గమనించడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థను బలోపే తానికి గ్రామాలు యూనిట్‌గా సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల అమలు జరగడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎం పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామాలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులను మింగుతున్న వైనం సరికాదు. గ్రామాలపై ఇక్కడ పెత్తనం చేయడం వల్ల అవి అభివృద్ధి చెందడం లేదు. గ్రామాలను స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సాహించాలే తప్ప కర్రపెత్తనం చేయడం సరికాదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేక పోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహి తంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు మొదలు ఇతరత్రా కార్యక్రామలు బలంగా ముందుకు సాగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో లక్ష్యాన్ని సాధించడం లేదు. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. సర్పంచ్‌లకు అజమాయిషీ ఉండాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. తాజాగా కరోనా ఇంకా విజృంభించడానికి పరిశుభ్రతా లోపం కూడా కారణంగా చూడాలి. కరోనాలాంటి వైరస్‌లను అరికట్టాలంటే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు,పొలం ప్రాంతాలు, గ్రామ శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగత మైన శ్రద్ధకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కావడం లేదు. కరోనా లాంటి వైరస్‌లు విజృంభించి అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ముగురునీరు ఎక్కడపడితే అక్కడ వచ్చి చేరుతోంది. పారిశుద్య కార్యక్రమాల్లో ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం తొలిసారిగా ఆర్థిక చేయూత ఇవ్వడం ద్వారా గ్రామాల్లో కొంత మార్పు కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ పూర్తిస్థాయిలో దీని కార్యక్రమం సాగడం లేదు. ఆరుబయట మలవిసర్జన కారణంగా మనదేశంలో అనారోగ్యకర వాతావారణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్రమణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామ స్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం లేదు. వారికి ఆర్థిక స్వేచ్ఛను ఇవ్వడం లేదు. ఇకపోతే అనేక పథకాలకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నా ఫలితం మాత్రం కానరావడం లేదు. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యుల ను చేయడంతో పాటు, గ్రామాలను పరిపుష్టం చేసేలా కార్యక్రమాలను రూపొందించాల్సి ఉంది.

# నిర్వీర్యం చేస్తున్న సమాంతర వ్యవస్థ

**- గ్రామాలకు నేరుగా నిధులతోనే మార్పు - ఉపాధిహామిని గ్రామాభివృద్ధికి జోడించాలి**



**విజయవాడ:** గ్రామాల్లో ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నప్పటికి సమాంతర వ్యవస్థను నడపడం వల్ల గ్రామాల రూపురేఖలు మారడం లేదు. గతంలో జన్మభూమి కమిటీలను విమర్శించి న జగన్ ..తాను అధికారం చేపట్టాక వలంటీర్లను పెట్టి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. వైకాపా ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న వలంటీర్ వ్యవస్థ సర్పంచ్‌ల బాధ్యతలను విస్మరించేలా చేయడమే గాకుండా..గ్రామాల్లో వారి అజమాయిషీ లేకుండా చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చర్యలకు ఉపక్రమించడం లేదు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. అప్పుడే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేఛ్చతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించారు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామిలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న నిర్ణయంతోనే గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించడంపై నిర్నయం తీసుకోవాలి.కేంద్రం ఇందుకు ముందుకు రావాలి. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవడం సహా అనేక విషయాల్లో రాష్ట్రాలతో ప్రభుత్వం చర్చించాలి. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు పనులు కల్పించ వచ్చని పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని సర్పంచులు సైతం అంగీకరిస్తున్నారు. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు.

# నెరవేరని వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యం

**- ఆశించిన ఫలితం సాధించని పథకం - గ్రామాల్లో మరింతగా చైతన్యం రావాల్సిందే**

**కర్నూలు:** దేశవ్యాప్తంగా వ్యక్తిగత మరగుదొడ్ల నిర్మాణం కోసం నేటికీ స్పష్టత లేదు. ఇంతకాలం ప్రచారం చేసినా ఇంకా లక్ష్యం నెరవేరడం లేదు.గ్రామ సీమల్లోని 42 శాతం జనాభాకు నేటికీ మరుగుదొడ్లు కరవైన పరిస్థితిలో, కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలూ వాటి నిర్మాణ నిర్వహణల్ని ఓ సవాలుగా భావిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొన్ని జిల్లాల్ని ఓడీఎఫ్‌లుగా ప్రకటించింది. వార్డు కమిటీలు, స్వయంసహాయక సంఘాలు, పట్టణ సమాఖ్యల ఉమ్మడి కృషితో కొన్ని గ్రామాలు ఈ లక్ష్యం సాధించాయి.. కూలిపనులు చేసి సంపాదించిన సొమ్ముతో మరుగుదొడ్లు నిర్మించుకొని ఇతర ప్రాంతాలవారికి ఆదర్శ ప్రాయులయ్యారు.

అధికారుల కృషితోనే నియోజకవర్గంలో నూరు శాతంఓడీఎఫ్ దిశగా అడుగులు పడతాయి. సమీక్షలు, సమావేశాలు నిర్వహించి సర్పంచ్‌లను పురమాయించడంతో మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలు దృష్టి సారించారు. దీంతో గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు ఉద్యమంలా సాగుతున్నాయి. ఓడీఎఫ్ సాధించేం దుకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంక్షేమ పథకాలను కట్ చేస్తూ మరుగుదొడ్ల నిర్మాణాలను ఉద్యమంలా చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో 46శాతం ప్రజలు మరుగుదొడ్లు ఉపయోగిస్తున్నారు. దీనిఇకతోడు పరిశుభ్రతకు సంబంధించిన పనులు తమకు సంబంధిం చినవి కావన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రతా సాధనలో భాగంగా, శౌచాలయ వ్యవస్థపై ఎనలేని కేంద్రం శ్రద్ధ చూపుతోంది. బహిరంగ మలవిసర్జన రహిత ఊళ్లు, ఇంటింటా మరుగుదొడ్లు' ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టి ఇప్పటికి మూడేళ్లు గడిచాయి. ఏపీ ప్రభుత్వం వివిధ విభాగాలవారితో ప్రచార బృందాల్ని ఏర్పాటుచేసి, మారుమూల గ్రామాలకీ పంపించీ అవగాహన పెంచేందుకు కృషిచేస్తోంది. ఏపీలోని అనేక గ్రామాలు బహిర్భూమి సమస్య నుంచి సంపూర్ణంగా బయట పడ్డాయని కేందప్రభుత్వ ఆధ్వర్యంలోని పారిశుద్ధ్య మంత్రిత్వశాఖ ఇదివరకే వెల్లడించింది. మొత్తం 72లక్షల మరుగుదొడ్లు అవసర మైన ఏపీలో ఇప్పటికే 44.1 లక్షల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటి ఏర్పాటుతో పాటు వినియోగమూ ముఖ్యమంటూ వందల సంఖ్యలో సదస్సులు నిర్వహించారు. పాఠశాలల్లో మరుగదొడ్ల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలి ప్రాథమ్యంగా ప్రకటించింది. ప్రభుత్వాల, ప్రజల ఆలోచనా ధోరణిని బట్టే శౌచాలయ నిర్మాణ పక్రియ ముందుకు సాగుతుంది. ఉమ్మడి భాగస్వామ్యమే స్వచ్ఛతను, శుభ్రతను సాకారం చేస్తుంది.అందుకు అనుగుణంగా అవసరమైతే కఠినచర్యలు తీసుకోవాలి. స్వచ్ఛతకు సంబంధించి ప్రజల్లో చైతన్యంతో పాటు కఠిన నిబంధనలు అమల్లోకి రావాలి. దీనిని తప్పనిసరి చేయడం ద్వారానే లక్ష్యం సాధించగలం.

# మిర్చి రైతును వెన్నాడుతున్న నష్టాలు

**నకిలీ విత్తన విక్రేతలపై చర్యలు శూన్యం**



**గుంటూరు :** మిర్చి రైతు కంట కన్నీరు కారుతోంది. కల్తీ, నకిలీలను సహించేదే లేదన్న ప్రభుత్వ పాలనలో వాటిని అమ్ముకొని రైతులను నిలువునా మోసం చేసిన కంపెనీలపై ఒక్క చర్య కూడా లేదు. కల్తీ మిర్చి నారు అమ్మిన నర్సరీలపై, డీలర్లపై కేసుల్లేవు. కంపెనీల నుండి నష్ట పరిహారం ఇప్పించాలని రైతులు రోడ్డెక్కితే పోలీస్ కేసులే తప్ప రైతులకు ఊరట దక్కలేదు.. కంపెనీలు, నర్సరీల నుండి పరిహారం ఇప్పించే బాధ్యత నుండి ప్రభుత్వం చేతులెత్తేసింది. మిర్చి రైతులు లబోదిబో మంటుండగా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. ఏటా నకిలీ, కల్తీ విత్తనాలు, నారు అమ్మిన వారిపై చర్యల విషయంలో ఇప్పటికీ తగిన విధానం లేకుండా పోయింది. కంపెనీలు, డీలర్ల మెడలు వంచి రైతులకు పరిహారం ఇప్పించాల్సిన సర్కారు మీనమేషాలు లెక్కిస్తోంది. నకిలీ కంపెనీలు స్వైర విహారం చేస్తున్నా ఊరూరా నెలకొల్పిన సచివాలయాలు, వలంటీర్లు, రైతుభరోసా కేంద్రాలు, పోలీసులు, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఏంచేస్తున్నాయో తెలీదు. మిరప పండించిన రైతాంగం ఏటేటా కష్టాల సుడిగుండంలో చిక్కుకుంటోంది. కల్తీ విత్తనాలు, నకిలీ నారు, అంతుబట్టని తెగుళ్లు, అధిక వర్షాలు, వరదలు, మధ్య మధ్య వర్షాభావం కట్టకట్టుకొని ముప్పేట దాడి చేస్తున్నాయి. రైతులకు భారీ నష్టాలు మిగిల్చాయి. అచేతనావస్థలో పడ్డ లక్షలాది మంది రైతులు తమకు ప్రభుత్వమే దిక్కని వాపోతున్నారు. రాష్ట్రంలో సాగయ్యే వాణిజ్య పంటల్లో పత్తి తర్వాత అధిక విస్తీర్ణంలో వేసేది మిర్చినే. ఒక ఎకరాలో మిర్చి సాగుకు కనీసం రూ.లక్ష వరకు పెట్టుబడి అవుతుంది. అదే కౌలు రైతులకైతే ఇంకా అదనం. ఎకరాకు రూ.లక్ష వేసుకున్నా తక్కువలో తక్కువ రూ.2 వేల కోట్ల పెట్టుబడి నష్టం. ఉత్పత్తి నష్టాన్ని అంచనా వేస్తే రైతులకు జరిగిన నష్టం కొన్ని రెట్లు ఎక్కువ. మిర్చిని అధికంగా సాగు చేసిన గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కృష్ణా, అనంతపురం జిల్లాల రైతులు ఈ నష్టాల్లో సింహభాగం భరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రైతులకు నష్ట పరిహారం, బీమా చెల్లిస్తేనే రైతుకు భరోసా దక్కుతుంది.. నకిలీ, కల్తీ విత్తనాలమ్ముతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు చేపట్టక పోతే మార్కెట్లో వారు పెత్తనం చెలాయిస్తారు. ఈ సమస్యలపై అధ్యయనం చేసి ఆదుకోవాల్సి ఉంది.



## రెడ్ చీరలో అదరగొడుతున్న దేత్తడి హారిక..

దేత్తడి హారిక.. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. యూట్యూబ్ స్టార్ గా తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తెలంగాణ యాసలో మాట్లాడుతూ.. యూట్యూబ్ లో అందరికీ ఇచ్చిపడేసే వీడియోలతో నెట్టింట బాగా పాపులర్ దేత్తడి హారిక. సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో ఈ చిన్నది బిగ్ బాస్ గేమ్ షోలో అవకాశం అందుకుంది. నాగార్జున హోస్ట్ గా చేసిన బిగ్ బాస్ సీజన్ 4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. హౌజ్‌లో తనదైన అల్లరి పనులతో టాప్ 5లో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా తన ఇంస్టాగ్రామ్ అకౌంటులో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది ఈ భామ. 9 సెప్టెంబర్ 1997న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది అందాల తార అలేఖ్య హారిక. ఈ బ్యూటీకి వంశీ కార్తీక్ అనే ఒక సోదరుడు కూడా ఉన్నాడు. సోషల్ మీడియాలో ఈ చిన్నదాన్ని ఫాలో అయ్యేవారి సంఖ్య ఎక్కువే.. హైదరాబాద్ లోని ఓ పాఠశాలలో స్కూలింగ్ విద్య పూర్తిచేసింది. మెహదీపట్నంలో ఉన్నసెయింట్ ఆన్స్ కళాశాల నుంచి బ్యాచలర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి డిగ్రీ పట్టా పొందింది ఈ వయ్యారి భామ. అలేఖ్యకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్‌పై మక్కువ ఎక్కువ. చిన్నప్పటి నుంచి కొరియోగ్రాఫర్ కావాలని కోరిక. 2015లో ఆమె హైదరాబాద్‌లోని అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలేఖ్య దాదాపు మూడు సంవత్సరాలు అక్కడ పని చేసింది. ఆతర్వాత సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. కొన్ని సినిమాల్లోనూ నటించింది. అలాగే ప్రైవేట్ ఆల్బమ్స్ లోనూ నటించింది దేత్తడి హారిక.

## ఆ హీరో తెగ ఇబ్బంది పెట్టేవాడు : శ్వేతబసు



మొదటి సినిమాతోనే కుర్రకారును హృదయాల్లో ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుంది. కొన్నేళ్లుగా ఆమె తెలుగు సినిమాకు దూరంగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి మాట్లాడారు. ఒక తెలుగు సినిమా సెట్‌లో దారుణంగా అవమానించారని అన్నారు. ఆ సెట్‌లో ప్రతిఒక్కరూ శరీరాకృతి విషయంలో ఎంతగానె ఎగతాళి చేశారని చెప్పారు. ఆ మాటలు ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. “నటిగా నేను సంతృప్తిగానే ఉన్నా. నాకు నచ్చిన సినిమాలు చేశాను. ప్రస్తుతం టెలివిజన్ ఇండస్ట్రీలో రాణిస్తున్నాను. కెరీర్ పరంగా ఇబ్బందిపడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఒక తెలుగు సినిమా సెట్‌లో చాలా ఇబ్బందిపడ్డా. హీరోతో పోలిస్తే నేను ఎత్తు తక్కువగా ఉన్నానని సెట్‌లో ఉన్న ప్రతిఒక్కరూ నన్ను ఎగతాళి చ్టేసవారు. హీరో ఆరడుగులు ఉంటే ఈవిడేమో 5 అడుగులు ఉందని కామెంట్ చేసేవారు. ఇక, హీరోతో వచ్చిన సమస్య మరో స్థాయిలో ఉండేది. అతను ప్రతి సన్నివేశాన్ని మార్చేస్తుండేవాడు. గందరగోళానికి గురి చేసేవాడు. రీటేక్స్ ఎక్కువగా తీసుకునేవాడు. నిజం చెప్పాలంటే నాక్కూడా తెలుగు సరిగ్గా రాదు. కానీ, నేను ఏదో ఒకరకంగా డైలాగ్స్ నేర్చుకొని షూట్‌లో నడిపించేదాన్ని. అతను మాత్రం అలా కాదు. మాతృభాష తెలుగే అయినప్పటికీ అతనికి భాషపై పట్టు లేదు కానీ, నన్ను మాత్రం నా కంట్రోల్‌లో లేని నా ఎత్తు గురించి కామెంట్ చేసేవాడు. ఎత్తు అనేది వారసత్వంగా వస్తుంది కదా. దానికి నేనేం చేసేది. నాకు తెలిసి నేను అంత బాధపడిన సెట్ ఏదైనా ఉందంటే అదే” అని శ్వేతా బసు అన్నారు. 11 ఏళ్ల వయసులోనే నటిగా కెరీర్ ప్రారంభించింది శ్వేతా బసు ప్రసాద్. ‘మక్డి’ అనే సినిమా ఆమె నటించిన తొలి చిత్రం. 2008లో తెరకెక్కిన ‘కొత్తబంగారు లోకం’తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా విజయం తర్వాత ‘రైడ్’, ‘కాస్కో’, ‘కళవర్ కింగ్’, ‘ప్రియుడు’, ‘జీనియస్’ వంటి చిత్రాల్లో యాక్ట్ చేశారు. 2018లో విడుదలైన ‘విజేత’ తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో యాక్ట్ చేయలేదు.

## ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నా : సాయిపల్లవి



ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని కోరికను బయటపెట్టేసింది సహజనటి సాయిపల్లవి. ఆమెకు జాతీయ అవార్డు అందుకోవాలని ఎంతో ఆశగా ఉందట. దానికి బలమైన కారణం కూడా ఉందట. ఆ విషయం గురించి ఆమె మాట్లాడుతూ ‘పెళ్లప్పుడు కట్టుకోమని మా మామ్మ నాకు ఓ చీర ఇచ్చింది. అప్పుడు నాకు 21ఏళ్లు. అప్పటికింకా నేను సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వలేదు. అసలు ఆ ఆలోచనే లేదు. పెళ్లి చేసుకునేటప్పుడు కట్టుకుందామని ఆ చీర దాచుకున్నాను. కొనేళ్లకు అనుకోకుండా ‘ప్రేమమ్’తో నటిని అయ్యాను. ‘ఫిదా’తో మంచి పేరొచ్చింది. ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్టాత్మక అవార్డు కూడా అందుకుంటాననే నమ్మకం వచ్చింది. అందుకే.. జాతీయ అవార్డు అనేది నిజంగా నాకొస్తే.. అప్పుడు మా మామ్మ ఇచ్చిన చీర కట్టుకొని ఆ అవార్డు అందుకోవాలి అని నిశ్చయించుకున్నా. నిజంగా అవార్డు వచ్చినా, రాకపోయినా.. ఆ చీర ధరించే వరకూ ఆ ఒత్తిడి మాత్రం నన్ను వదలదు.’ అంటూ చెప్పుకొచ్చింది సాయిపల్లవి. నిజానిక్కూడా ఈ దఫా సాయిపల్లవికి నేషనల్ అవార్డు పక్కా అని పలువురి అభిప్రాయం. ‘అమరన్’లోని ఆమె నటనకు తప్పకుండా అవార్డు వస్తుందని చాలామంది నమ్ముతున్నారు. అదే జరిగితే సాయిపల్లవి ఒత్తిడీ తీరుతుంది. అభిమానుల ఆకాంక్షా నెరవేరుతుంది.

## రెండో సినిమా పాన్ ఇండియా హీరోతో దూసుకెళ్తున్న ప్రీతి ముకుందన్

టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్‌కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ ‘ముత్తు ము2’ యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన ‘ఓం భీమ్ బుష్’ సినిమాతో హీరోయిన్ గా మారింది.‘ఓం భీమ్ బుష్’ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.



Editer : Gunnala Anil Reddy,Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656